# ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**మంత్రి పొంగులేటి**




16వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 12, జూన్ 2024 16 పేజీలు




# అధినేత మాటే శిరోధార్యం

**బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు ఓ ప్రత్యేకం**

అంకితభావంతో పార్టీ అభివృద్ధికి విశేష కృషి

ఎన్నికలు ఏవైనా ఆయనంటే ఓ నమ్మకం

అనతికాలంలోనే అందరి మనసు గెలుచుకున్న గాయత్రి రవి

కష్టాలకు కదిలిపోయి...సమస్యలకు తలొగ్గి చలించి పోయే మనస్తత్వం కాదు ఆయనది... అంకితభావంతో పార్టీ అధినేత మాటే శిరోధార్యంలా...ఇచ్చిన మాటకోసం కట్టుబడి పనిచేసి శత్రువుల మనసును సైతం గెలుచుకునే రాజకీయ నేర్పరి ఆయన... ఆయనే బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేత అనేక సందర్భాలలో శభాష్ రవి అనిపించుకుంటూ అధినేతకే ఆత్మీయుడిగా మారిపోయారు. ఆయనే రాజ్యసభ సభ్యులు, ఎంపీ వద్దిరాజు రవి చంద్ర అలియాస్ గాయత్రి రవి. నమ్మిన సిద్ధాంతం కోసం, నమ్ముకున్న వారి కోసం ఎంతకైనా తెగువచూపే నాయ కునిగా, విశ్వాసపాత్రునిగా పేరుగాంచిన వద్దిరాజు రవిచంద్ర ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ముఖ్యంగా బీఆర్ఎస్‌లో ఓ ప్రత్యేకమనే చెప్పాలి.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

16 లో..

# సర్కార్ చేతిలో పైసా లేదట




మా సెంట్రల్ లైటింగ్ సంగతేంది సార్


ఎన్నికలయ్యాయి ఇప్పుడైనా మోక్షం దక్కేనా

పేట ఎంఎల్ఏ కి పట్టణ ప్రజల ప్రశ్నలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఎన్నిసార్లు చెప్పుకున్నా అశ్వారావుపేట పట్టణ ప్రజల గోడు ఒక్కటే. సెంట్రల్ లైటింగ్ సెంట్రల్ లైటింగ్. ఇప్పటికి ఈ విషయం మీద ప్రభాతవార్త అందించిన కథనాలకు అంతు లేదు. చూసేవాళ్ళకి విసుగొస్తోంది కానీ.,ఇదంతా అరణ్యారోదనే అవుతున్నది. ఇప్పుడా అప్పుడా.,నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌లో పట్టణీకరణకు నిధులు మంజూరై దాదాపు ఏడాది దాటింది. ఈరోజుకీ ఓ దారవ్వలేదు. ఎక్కడికక్కడ మెయిన్ రోడ్‌ని తవ్విపారేసి పాడుబడ్డ వీధుల్ని ప్రజల ఖర్మానికి వదిలేశారు. ఎప్పుడు మొదలెట్టి పూర్తిచేస్తారో ఎవరూ

2వ పేజీలో...



# నేటి నుంచి మోగనున్న బడిగంట

వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం

ఇక పాఠశాలల్లో పండుగ వాతావరణం

తొలిరోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ

మామిడి తోరణాలతో ముస్తాబైన పాఠశాలలు






# ఫీజుల దోపిడీ సీజన్!

గాడి తప్పుతున్న విద్యావ్యవస్థ

ఫీజుల నియంత్రణ లేకుండా పోయింది

విద్యను వ్యాపారంగా మార్చారు

ఏడాదికి ఏడాది పెరిగిపోతున్న స్కూల్ బ్రాంచీలు

కలెక్టర్ కొరఢా ఝుళిపించాల్సిందే..

2వ పేజీలో...

ఖమ్మం, ప్రభాతవార్త:

ఎండాకాలం... వానాకాలం... సీజనల్ వ్యాదుల కాలం మాదిరిగానే... ఫీజుల దోపిడి కాలం కూడా వచ్చేసింది. విద్యను సామాజిక దృక్పదంతో కాకుండా ఒక వ్యాపార వ్యవస్థగా మార్చుకుంటున్నారు కొందరు కేటుగాళ్లు...

# సర్కార్ చేతిలో పైసా లేదట

(మొదటి పేజీ తరువాయి..)

చెప్పలేకపోతున్నారు. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదట. ఉన్నప్పుడు కనికరిస్తారట. వారిదగ్గర అవి ఉండేదెప్పుడో సుందరీకరణ జరిగేదెప్పుడో అంతా మిథ్య. గడచిన అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ అబ్యర్థిగా నిలబడ్డ జారె.ఆదినారాయణ సెంట్రల్ లైటింగ్ పూర్తిచేయడమనేది తన హామీల్లో ఓ ప్రధానమైందని బల్లగుద్దిమరీ చెప్పారు. జనం నమ్మారు. సీట్లో కూర్చోబెట్టారు. సరే వెంటనే పనులు జరిగిపోతాయా అంటే కష్టమే. కాస్త కాలూచేయీ కూడదీసుకుని ఎంఎల్ఏ సార్ స్థిమిత పడాలి కదా. ఆయన నిలదొక్కేసరికి పార్లమెంట్ ఎన్నికలు రానేవచ్చాయి. మంచి సాకు దొరికింది. అమ్మో.,ఎలక్షన్ కోడ్ ఉంది గాలికూడా పీల్చకూడదన్నారు. మళ్ళీ స్థిమిత పడ్డారు. తెలియక అడుగున్నాం.,కొనసాగింపు పథకాలకు (ఆన్‌గోయింగ్ స్కీంలు) ఎలక్షన్ కోడేంది సారూ. సరే ఒప్పుకుందాం. కోడ్ అడ్డొచ్చి ఉంటుందని మళ్ళీ సర్దుకుందాం. ఆ తంతు ముగిసి మెల్లగా రోజులు గడుస్తున్నాయి. సెంట్రల్ లైటింగ్ ఉలుకూ పలుకూ లేదు. ఏ అధికార పార్టీ లీడర్‌దగ్గర దీన్నిగురించి ప్రస్తావించినా.,ప్రభుత్వం దగ్గర డబ్బెక్కడుందండీ.,పైగా ఇది ఆర్‌అండ్‌బి శాఖ. ఇందులో అసలు వెలుసుబాటు లేదంటూ సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. ఇంతకీ ఖజానాలో డబ్బులేక ఆపారా, ఎన్నికల కోడ్ అడొచ్చి ఆపారా. గల్లాపెట్టె దివాళా తీసిందే నిజమైతే.,అశ్వారావుపేటకు పట్టుకున్న దరిద్రం ఇప్పట్లో వదలదన్నమాట. ఇక్కడ ఎంఎల్ఏ ని బాధ్యుణ్ణి చేయడం కూడా సమంజసం కాదు. తన పరిధిలో ఉన్నంతలో ముందుకు నెట్టేందుకు ఏదో టైంలో ప్రయత్నిస్తూనే ఉండి ఉండాలి. అక్కడ తడి ఆరితే పాపం ఈయనేం చేస్తారని అనుకోవడం ధర్మమే. అలా అని ఎన్ని సంవత్సరాలు ఇలా మన పట్టణాన్ని శిథిలావస్థలో చూస్తూ అవస్థలు పడదాం. ఎక్కడోచోట ముగింపు అనేది ఉండాలి కదా. మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు కృషితో గరిష్ఠంగా రూ.25 కోట్ల గ్రాంటు తెచ్చామని నాడు ప్రకటించుకున్నారు. కాదు కాదు.,అదింకా తగ్గిందన్నారు ఆ తర్వాత. సరే ఎంతోకొంత అనుకున్నా.,ఆయన హయాంలోనే పనులు కావాల్సింది. అందుకు ఎన్నో అవరోదాలు ఎదురయ్యాయి. చివరికి ఈ లక్ష్యాన్ని చేరకుండానే ఆయన మాజీ ఐపోయారు. తన పదవీ కాలంలో ఈ మహత్కార్యాన్ని ప్రజలకు అందించనందుకు ఆయనని కూడా పత్రికలవారైతేనే, జనాలైతేనే నిందించారా లేదా. మరి ఈరోజున పదవిలో కూర్చున్న జారె కూడా ఇందుకు బాధ్యత వహించాలా వద్దా. అందుకనే ప్రజలంతా ఎంఎల్ఏ వైపే చూస్తున్నారు.

అనుక్షణం జవాబు చెప్పక తప్పదు. ఇంతకీ కొసమెరుపేమంటే ఏ ప్రభుత్వ ప్రధాన శాఖలో కూడా డబ్బులేదట. సర్కార్ బీదరికంలో మగ్గుతున్నదట. ఈ పరిస్థితుల్లో అశ్వారావుపేట ప్రజల అదృష్టం ఎలా ఉందో దేవుడికెరుక.

---

# ఫీజుల దోపిడి సీజన్..!

(మొదటి పేజీ తరువాయి..)

డబ్బే పరమావదిగా భావించి విద్యవ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. కొందరు ఏడాది తిరగకముందే మరో కొత్త బ్రాంచిని నెలకొల్పుతున్నారు. మరో ఏడాది తిరిగి వచ్చేలోగానే మరో గల్లిలో బహుళ అంతస్థులను నిర్మించి మరోక బ్రాంచిని ఏర్పాటు చేస్తున్నారు. ఒకరిపై ఒకరు పోటిగా ఎంచుకొని నాదిపైచేయి అంటే లేదు నాదే పైచేయి అన్నట్లుగా వీధికొక బ్రాంచిని ఏర్పాటు చేసుకొని కోట్ల రూపాయలు పోగేసుకుంటున్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్ కల్గిని విద్యావ్యవస్థ తమదని తమ సంస్థకు వచ్చిన ర్యాంకులు మరి ఏ సంస్థలో కూడా రాలేదని ఊదరకొట్టుడు ప్రకటనలు చేస్తున్నారు. కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని ఇటు విద్యార్థులకు అటు వారి తల్లిదండ్రులను భ్రమింపచేసి పోటితత్వాన్ని ముందు వరుసలో ఉంచి వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కోట్ల రూపాయలు జేబులు నింపుకుంటున్నారు.

**– ఫీజుల నియంత్రణ లేదు –**

ఖమ్మం కేంద్రంగా కొందరు విద్యావ్యాపారులు ఒక రింగుగా ఏర్పడి అందినకాడికి దండుకుంటున్నారు. ఫీజులు భారీగా పెంచి తల్లిదండ్రుల ఆశయాలపై ఆకాంక్షలపై తొలిదశలోనే నీళ్ల చల్లుతున్నారు. నాణ్యమైన విద్య బహుళ అంతస్తులు సంపన్న వర్గాల పిల్లల మద్యలో ఆకర్షణీయమైన వాక్చుతార్యాన్ని ప్రదర్శిస్తూ నమ్మబలుకుతూ, మోసాలకు పాల్పడుతూ కాలం వెల్లదీస్తూ ర్యాంకుల మాటున డబ్బు రాబట్టుతున్నారు. వంద మంది విద్యార్థులు చదివే ఒక పాఠశాలల్లో కనీసం పట్టుమని ముగ్గురికి కూడా సెంట్ పర్సంట్ మార్కులు రావు. 97మందిలో సగం మంది ఫెయిలవుతున్నారు. ఫెయిలయిన అంశాన్ని పక్కన పెట్టి, పది జిపిఏ మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలను పేపర్లలో ప్రకటనలిస్తూ తమ విద్యావ్యవస్థ తిరగులేనిదని, విజయదుందుభి మ్రోగించిందని, ప్రభంజనం సృష్టించిందని, రంగుల వలయంలో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసాలకు పాల్పడుతున్నారు. దీని ఆధారంగా ఫీజులు వీపరితంగా పెంచి తమ విద్య సంస్థలో ఖాళీలు లేవని ఒక వేళ ఉన్న తమ పెట్టే పరీక్షల్లో పాస్ కావాలని సైకాలజికల్‌గా విద్యార్థులను వారి తల్లిదండ్రులను భ్రమింపచేసి పోటితత్వాన్ని జోడించి క్యాష్‌గా మలుచుకుంటున్నారు. ఏడాదికి ఏడాది ఫీజులు పెంచుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.

**– విద్యను వ్యాపారంగా మార్చేశారు –**

విద్యను కొందరు వ్యక్తులు వ్యాపారంగా మార్చేశారు. పైరవీలు తమ వద్ద పనిచేయవని పోలీసులైనా, న్యాయవాదులైనా, రాజకీయ నాయకులైనా, పలుకుబడి కల్గిన ప్రజాప్రతినిధి అయినా సరే తమ వద్ద పైరవీలు పనిచేయవని పైకి మేకపోతు గంబీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. లోలోన చేసేదంతా గుడిసెట్టి వేషాలు, డబ్బుకోసం అధికారులను పావుగా వాడుకుంటున్నారు. అవసరమైతే బెదిరింపులకు దిగుతున్నారు. కొందరు రౌడీలను, వారి విద్యసంస్థల్లో ఉద్యోగులుగా నియమించుకొని వారి ద్వారా అవసరమైతే దాడులు, దౌర్జన్యాలు చేయడానికి సైతం వెనుకడుగు వేయడం లేదు. కొందరు అధికారులకు చేయితడిపి అందినకాడికి మూట అప్పజెప్పి దాని ద్వారా వారి అవసరాలను ఆసరాగా చేసుకొని బ్లాక్‌మెయిల్‌కు దిగుతున్నారు. ఇదే వారికి అందివచ్చే అంశంగా మలుచుకొని ప్రతి సంవత్సరం ఫీజులు విచ్చలవిడిగా ఎవరికి వారుగా ఇష్టానుసారంగా పెంచుకుంటూ పోతున్నారు. దీనిని నియంత్రించే నాథుడే కనిపించడం లేదు. రాష్ట్రం మొత్తం ఒకలాగా ఉంటే ఖమ్మంలో మాత్రం విద్యను వ్యాపారంగా మార్చేస్తున్నారు.

**– కొందరు వ్యక్తుల చేతుల్లోనే విద్య కేంద్రికృతమైంది –**

ఖమ్మంలో పట్టుమని పది మంది కూడా లేని వ్యక్తులు వారి వద్ద విద్య కేంద్రికృతమైంది. వారు ఏది చెబితే అదే చట్టం... అదే శాసనంగా మారుతుంది. ప్రచారంలో వారి విద్యసంస్థను ముందు వరుసలో ఉంచి పబ్లిక్‌లో కార్పొరేట్ స్థాయి విద్య అంటూ మోసాలకు పాల్పడుతున్నారు. అధికారుల దగ్గర కొన్ని సంస్థలకు కొన్ని మాత్రమే అనుమతులుతీసుకొని మరికొన్ని ఎగనామం పెట్టి బ్రాంచీలకు బ్రాంచీలు స్థాపిస్తూ బస్తాల కొద్ది డబ్బు సంచులు నింపుకుంటున్నారు. విద్యా సంవత్సరం వచ్చిందంటే చాలు వారికి కాసుల పంట పండినట్లే. డబ్బులు లెక్కపెట్టాలంటే సమయం వారికి సరిపోదు. అందుకే నాలుగైదు డబ్బులు లెక్కపెట్టే మిషన్లను కొనుగోలు చేసి వాటి ద్వారా డబ్బులు లెక్కిస్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలి. వారికి ఫోన్ చేస్తే కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయరు. ఒక వేళ ఫోన్ ఎత్తిన కూడా సరైన సమాధానం చెప్పరు. అవతలవారికి అవమానపరుస్తూ, హేళన చేస్తున్నట్లు వారి సంబాషణ ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫీజుల తగ్గియమని అడిగితే మీదపడి దాడి చేసినంత పని చేస్తున్నారని, నోటికి వచ్చినట్లు దుర్భాషలాడుతున్నారని మరికొందరు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరు మోసిన విద్యాసంస్థలుగా చెలామణి అవుతున్న ఆ విద్యా సంస్థలోనే ఫెయిలయినా విద్యార్థుల శాతం ఎక్కువగా నమోదు అవుతుంది.

**– సర్వం విద్యార్థుల నుంచి డబ్బులు వసూళ్లు –**

ఒక విద్యా సంస్థలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు కేవలం విద్యపైనే ఎక్కువ శ్రద్ధ చూపి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయి. కానీ పేరు మోసిన కొన్ని విద్యా సంస్థలు మాత్రం కల్చరల్ పేరుతో ఒకే రకమైన డ్రస్‌లు వేసుకోవాలని విద్యార్థులపై ఒత్తిడి తీసుకువచ్చి ఆ డ్రెస్సులు కూడా వేలాది రూపాయలు ఖర్చు చేయించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూళ్లు చేసి కల్చరల్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. ప్రెషర్స్‌డే పేరుతో విద్యార్థుల నుంచే వేలాది రూపాయలు వసూళ్లు చేసి పది లక్షలకు పైగా విద్యార్థుల నుంచి భారీగా సొమ్ము జమచేసి అక్కడ కూడా తమ చేతివాటాన్ని రుచిచూపిస్తున్నారు. విద్యార్థులు పెట్టాల్సిన బోజనం కూడా వాటికయ్యే ఖర్చులు విద్యార్థుల నుంచే వసూళ్లుచేస్తున్న దౌర్భాగ్య పరిస్థితి ఆ విద్యా సంస్థల్లోనే ఎక్కువగా ఉంది. పాఠశాలల్లోగాని లేదా కళాశాలల్లో గాని ఏ కార్యక్రమం చేయాలన్నా విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తేనే ఆ కార్యక్రమం ముందుకు వెళ్లుతుంది. రంగు రంగుల దుస్తులతో విద్యార్థులు వేసే డ్యాన్సులు సంస్కృతి కార్యక్రమాల పోటోలు తీసి ప్రెస్ నోట్లు తయారు చేసి పేపర్లలో తమ సంస్థ పేరు వచ్చేలాగా ఘనంగా వార్షికోత్సవ వేడుకలు, ప్రెషర్స్‌డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. వాస్తవంగా చెప్పాలంటే విద్యార్థులు వారి తల్లిదండ్రుల రెక్కల కష్టం నుంచి పైసా పైసా జమవేసిన రూపాయలను లక్షలుగా జమ చేసి నిత్యం వారి కష్టాన్ని ఏసి రూమ్‌లో కూర్చొని విద్యా సంస్థల నిర్వహకులు ఎంజాయ్ చేస్తున్నారు. ఇది ఊరికే పోదు ఏదో ఒక రోజు వడ్డితో సహా వసూళ్లు చేసే రోజులు సృష్టి తీసుకువస్తుందనడంలో సందేహం లేదు.

**– కలెక్టర్ తక్షణమే కొరఢా ఝులిపించాల్సిందే –**

విద్యను వ్యాపారంగా మలుచుకొని కోట్లకు కోట్లు దండుకుంటున్న విద్య వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారికి ఒంటపాడుతున్న విద్యాశాఖ అధికారులపై తక్షణమే కొరఢా ఝులిపించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. విద్యా సంవత్సరం వచ్చిందంటే చాలు కొందరు వ్యక్తులకు కాసుల పంట పండినట్లవుతుంది. సీజన్‌ను ఆసరాగా చేసుకొని ఇంటర్నేషనల్ పాఠశాలలు, ఇంగ్లీషు టెక్నో స్కూల్ అంటూ, కొత్త కొత్తపేర్లు సృష్టిస్తూ గల్లి గల్లికి కొత్తరకం నారాయణలు పుట్టుకువస్తూ, తాము చేసే చైతన్యం అంతకంతకూ రెట్టింపు చేస్తామంటూ, కృష్ణమ్మ కథలు అల్లుతూ, రెజొనెన్స్ తరహా ప్రతిధ్వనిస్తూ, హార్వెస్ట్ మాదిరిగా కోతలుపెడుతూ ప్రచారం చేస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే కొందరు రింగు మాస్టర్లు మాదిరిగా విద్యను వ్యాపారంగా మార్చేసిన విద్య రింగు మాస్టార్లు వారి కనుసన్నల్లోనే ఈ వ్యవస్థ వారి గుప్పెట్లో పెట్టుకొని చిన్నపాటి పాఠశాలలను పాతళంలోకి తొక్కేసే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. చిన్నపాటి పాఠశాలలు దశాబ్దాలుగా విద్యావ్యవస్థ నడిపిస్తున్న కూడా సంవత్సరానికి సంవత్సరం వెనుకపాటుగానే మిగిలిపోతున్నారు. నాణ్యమైన విద్య అందిస్తున్న కూడా ప్రచారంలో వెనుకపాటు తనంగా మిగిలిపోయి పైసా పైసాను ప్రచారానికి కోసి కోట్లకు కోట్లు వెనకేసుకొంటున్న కార్పొరేట్ విద్య వ్యవస్థలపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఏర్పడింది.

కనీసం మా పాఠశాలల్లో విద్యాబోదన చేసే ఉపాధ్యాయులకు నెలసరి వేతనాలుకూడా సక్రమంగా ఇవ్వడం లేదు. జీతం అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారు. పనిచేస్తేచేయి లేకుంటే మానేయి అనే పరిస్థితికి వచ్చేశారు. చదువురాని వారు కూడా కరస్పాండెంట్లు అవతారం ఎత్తి ఉన్నత విద్య అభ్యసించిన అద్యాపకులపైనే దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు అధికారులు చేతివాటాన్ని ప్రదర్శించి అనుమతులు లేని విద్యసంస్థలకు కొమ్ముకాస్తున్నారు. ఫీజుల నియంత్రణ లేకుండా పోయింది. వీటిని గాడిలోపెట్టేందుకు జిల్లా కలెక్టర్ స్వయంగా రంగంలోకి దిగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

---

# పోలీస్ శాఖలో బదిలీలకు శ్రీకారం

**ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్‌తో కదలిక**

**కోడ్ ముగియడంతో స్థాన భ్రంశం**

**మల్టిజోన్‌లో 13మంది ఇన్‌స్పెక్టర్లు**

**త్వరలో మరిన్ని బదిలీలు**

**మల్టిజోన్ ఐజి ఆవుల వెంకట రంగనాథ్**

క్రైం ఖమ్మం, జూన్ 11, ప్రభాతవార్త:

లోక్‌సభ సాధారణ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో బదిలీలకు పచ్చజెండా పడింది. ఈ మేరకు హోంగార్డు నుండి ఐఏఎస్ వరకు దశల వారీగా బదిలీలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్‌శాఖలో బదిలీల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ మల్టిజోన్ పరిధిలో పనిచేస్తున్న 13మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ మల్టిజోన్ ఐజిపి ఆవుల వెంకట రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు రానున్న రోజుల్లో మరికొంత మందికి జోన్ పరిధిలో ఆయా స్థానాలను బట్టి స్థాన భ్రంశం కలిగే అవకాశం ఉంది. మొత్తం మీద మార్చి నుండి ఇప్పటి వరకు ఎన్నికల కోడ్ ఉండటంతో ఎన్నికల ముందు తాత్కాలికంగా వీదుల్లో నియమితులైన వారితో పాటు పిరియడ్ పూర్తయిన మరికొందరికి కూడా స్థాన భ్రంశం కలిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొంత మందికి బదిలీలు జరిగిన నేపథ్యంలో మంచి పోస్టింగ్‌లు లభించాయి. ఖమ్మం సిఎస్‌బి3లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న కోపెల సతీష్‌ను పాల్వంచ టౌన్‌కు బదిలీ జరిగింది. అక్కడ పనిచేస్తున్న వి.వీరయ్యకుమార్‌ను బదిలీ చేశారు. ఖమ్మం డిటిసిలో పనిచేస్తున్న పి.వెంకన్నను వరంగల్ కమీషనరేట్‌కు అటాచ్ చేశారు. డిసిఆర్‌బి నిర్మల్‌లో పనిచేస్తున్న ఎమ్.నాయుళ్లను భైన్సల్ రూరల్ సర్కిల్‌కు బదిలీ జరిగింది. ముస్కం శ్రీనివాస్ భైన్సల్ నుండి ఐజిపి మల్టిజోన్‌కు స్థాన చలనం కలిగింది. పి.ప్రవీణ్‌కుమార్‌ను డిఎస్పీ నిర్మల్ నుండి నిర్మల్ టౌన్‌కు పోస్టింగ్ లభించింది. నిర్మల్ టౌన్‌లో పనిచేస్తున్న వి.అనిల్‌ను అక్కడ నుండి బదిలీ చేశారు. బాతుల సత్యనారాయణను నిజామాబాద్ కంట్రోల్ రూమ్ నుండి ఇల్లందు సిఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అక్కడ విధుల్లో ఉన్న పి.కరుణాకర్‌ను బదిలీ జరిగింది. బొంతల సత్యనారాయణను రామగుండం జిడికే టిఆర్ నుండి ఐజిపి మల్టిజోన్‌కు బదిలీ చేశారు. వి.వినయ్‌కుమార్ పాల్వంచ టౌన్ నుండి ఐజిపి మల్టిజోన్‌కు స్థాన చలనం కలిగింది. జి.రమేష్‌బాబు సిఎస్‌బి రామగుండం నుండి టాస్క్‌ఫోర్స్ రామగుండానికి బదిలీ జరిగింది.కె.దామోదర్ వెయిటింగ్ మల్టిజోన్-1 నుండి వరంగల్ కమీషనరేట్ కు ఎమ్ నరేష్ సిసిఎస్ నిజామాబాద్‌కు ఖాళీగా ఉన్న స్థానాల్లో స్థానభంశం కలిగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం కోసమే మావోయిస్టుల దుశ్చర్యలు

## - ఆదివాసీలు సంచరించే ప్రదేశాల్లో అమర్చిన బూబీట్రాప్స్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

### - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

*కొత్తగూడెం క్రైం, జూన్ 11 - ప్రభాతవార్త:*
తమ ప్రాబల్యం చాటుకునేందుకు, తాము ఉన్నామని తెలిపేందుకు నిషేదిత సీపీఐ మావోయిస్టులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, దీనివల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ఏజెన్సీ ప్రాంతాల్లో భద్రతా బలగాలను హతమార్చడమే లక్ష్యంగా చేసుకొని ఆదివాసీలు సంచరించే ప్రదేశాల్లో అమర్చిన బూబీ ట్రాప్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు. చర్ల మండలంలోని పూసుగుప్ప అటవీ ప్రాంతంలో, సరిహద్దు ప్రాంతాల్లోని అడవుల మీద, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి బతికే ఆదివాసీలు అడవుల్లోకి వెళ్లాలంటే మావోయిస్టులు పెట్టిన మంతుపాతర వల్ల ప్రాణహాని ఉందని



పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అనానరు. పోలీసులు వెంటనే అనుమానాస్పద అటవీ ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా బూబీట్రాప్స్ బయటపడ్డాయని, మావోయిస్టులు గుంతలు తవ్వి ఏర్పాటు చేసిన 70 బూబీ ట్రాప్స్ నుంచి 4396 పదునైన ఇనుప కడ్డీలను తొలగించి వాటిని స్వాధీనం చేసుకున్నారన్నారు. మావోయిస్టులు మంచి చేస్తున్నామని చెప్తూ ఆదివాసీల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని అన్నారు. మావోయిస్టుల దుశ్చర్యల వల్ల నిత్యం బిక్కుబిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారని, ఆదివాసీలు, జంతువులు సంచరించే ప్రాంతాల్లో వారు అమర్చిన ఐఈడీలు, బూబీ ట్రాప్స్ వల్ల ఇప్పటికే చాలా మంది ప్రాణాలను కోల్పోవడం జరిగిందని, తీవ్రంగా గాయాలపాలయ్యారని అనార్నరు. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆదివాసీల కోసమే మా పోరాటం అంటూ నీతులు వల్లించే మావోయిస్టు నాయకులు సరిహద్దు ప్రాంతాల్ని తమ ఆధీనంలోకి తీసుకొని ఆ అటవీ ప్రాంతాన్ని ఒక కోటలాగా తయారు చేసుకొని ఎవరూ తమ దగ్గరకు చేరకుండా ఇలాంటి నీచమైన పనులకు తెగబడుతున్నారని, సరిహద్దు ప్రాంతాల ఆదివాసీల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వానికి సహకరించాల్సిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# కబ్జా చేసిన భూములు వెలికితీస్తాం

## - ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఎవరినీ సహించం -అధికారులతో చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి, జూన్ 11, ప్రభాతవార్త:*
ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు గతంలో కబ్జాలు చేసి దర్జాగా అనుభవిస్తున్న వారు ఎంతటి వారైన ఉపేక్షించే ప్రశక్తే లేదని, ఆక్రమణలకు గురైన భూములన్నీ వెలికి తీస్తామని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని వేశ్యకాంతల చెరువు, తామర చెరువు, గాడిదల వాగులను మంగళవారం రెవెన్యూ, మున్సిపల్, ఐబి శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. పైన తెలిపిన చెరువులు మరియు ప్రభుత్వ స్థలాలు సైతం అక్రమణలకు గురైయ్యాయని, ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్‌లు పైశాఖల అధికారులతో కలిసి ప్రదేశాలను స్వయంగా పరిశీలించారు. వర్షాకాలం లోపులోనే పై చెరువులు తూములు, అలుగులు, చెరువు కట్టలు, చెరువుల్లో పూడిక తీయడం వంటి పనులు సకాలంలో పూర్తి చేసి రైతులకు అందించాలని సంబంధితశాఖ అధికారులకు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్



సూచించారు. ఎన్టీఆర్ కెనాల్ మీదుగా బేతుపల్లి చెరువు వద్దకు వెళ్లి కాలువను ఎమ్మెల్యే పరిశీలించి కాలువలో ఉన్న ముళ్ల పొదలను శుభ్రం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. అలాగే గాడిదలవాగును పరిశీలించి ఇది కబ్జాకు గురికావడంతో వరదలు వచ్చినప్పుడు ఇబ్బంది అవుతుందని ప్రజలకు ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. ఈ వాగు అక్రమించిన వారిని తొలగించి వేశ్యకాంతల చెరువు వరకు గాడిదలవాగు నుండి నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. తామర చెరవు తూములు పాడవటం వల్ల ఈ చెరువు పనులు నాసిరకంగా చేయడం వల్ల ఇబ్బంది పడాల్సి వచ్చిందని రైతులు ఎమ్మెల్యే రాఘమయికి ఫిర్యాదు చేశారు.



చెరువులు, భూ అక్రమణలకు పాల్పడిన వారు ఏ పార్టీ వారైనా ఉ పేక్షించేదే లేదని, ఇక్కడే కాదు నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమణలకు గురైన చెరవులన్నీ సర్వే చేసి సరిహద్దులు రాళ్ల ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, ఐబీశాఖ అధికారులను ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట తహసీల్దార్ యోగీశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, నీటి పారుదల శాఖ ఈఈ శ్రీనివాసరెడ్డి, డిఈ వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఏఈ సురేష్, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, పింగళి శామ్యుల్, కమల్‌పాషా, నాగళ్ల ప్రసాద్, నాగళ్ల నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం టూ శ్రీకాకుళం సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు

*సత్తుపల్లి, జూన్ 11, ప్రభాతవార్త:*
ప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం నుండి శ్రీకాకులం వరకు సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు ఖమ్మంలో ఉదయం 5.30 గంటలకు 9937 సర్వీస్ నెంబర్ గల సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభమై శ్రీకాకుళం చేరుకుంటుందని తెలిపారు. శ్రీకాకులం నుండి ఖమ్మంకు ప్రతి రోజు సాయంత్రం 9938 నెంబర్ గల సూపర్ లగ్జరీ బస్సు బయలు దేరుతుందని డిఎం తెలిపారు. ఖమ్మం నుండి శ్రీకాకుళం వరకు రూ. 1000 బస్సు చార్జీని నిర్ణయించారు. సత్తుపల్లి నుండి శ్రీకాకులానికి రాత్రి 8. గంటలకు ఈ బస్సు బయలుదేరుతుం దని డిఎం తెలిపారు. సత్తుపల్లి నుండి విజయవా డకు 6 డీలక్స్ బస్సులు నడుపుతున్నామని, అదే విధంగా సిద్దారం, సధాశివునిపాలెం, భీమవరం, మర్లపాడు మీదుగా ప్రతి రోజు బిహెచ్‌ఈఎల్ (హైదరాబాదు)కు సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్‌ను నూతనంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే అశ్వారావుపేట నుండి మందలపల్లి, దమ్మపేటల మీదుగా విజయవాడకు ఉదయం 6. గంటలకు ఒక బస్సు ప్రారంభమవుతుందని డిఎం తెలిపారు. ప్రయాణికులు ఈ అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపోమేనేజర్ కోరుతున్నారు.

# విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 11 ప్రభాతవార్త*
విద్యుత్ షాక్‌తో ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన ఒక కార్మికుడు మృతి చెందిన సంఘటన హుజూర్‌నగర్ పట్టణపరిధిలో మంగళవారం జరిగింది. హుజూర్‌నగర్ ఎస్ఐజి. ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్ఘడ్ రాష్ట్రం బస_ర్ జిల్లా కూకనార్ గ్రామానికి చెందిన రాంసింగ్ బాగేల్ అనే కార్మికుడు ఎన్ఎస్పీ కెనాల్ ఆధునీకీకరణ పనుల్లో పని చేస్తున్నాడు. ా మంగళవారం ముకా_్యల బ్రాంచ్ కెనాల్ పనుల్లో కార్మికులతో కలిసి కొలతలు చూసుకొని బయటకు వచ్చే సమయంలో కొలతల మెజర్‌మెంట్స్ పరికరంతో కాలువపైభాగానికి వస్తున్న సమయంలో 11 కెవి కరెంట్ లైన్‌కు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ట్రెండ్స్ స్టోర్‌లో చోరీకి యత్నం



*అశ్వారావుపేట రూరల్, జూన్ 11 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట పట్టణంలో గల ట్రెండ్స్ స్టోర్‌లో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. గుర్తు తెలియని దుండగలు తాళాలు పగులగొట్టి లోపలికి వెళ్ళేందుకు ప్రయత్నించారు. మంగళవారం ఉదయం సో్టర్ సూపర్‌వైజర్ తాళాలు పగులగొట్టింది పరిశీలించి పోలీస్‌లకు సమాచారం అందించారు. రూ.22వేల నగదు, కెమేరా స్టోరేజీ బాక్స్ మొత్తం తీసుకువెళ్ళినట్లు తెలుస్తుంది.

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



*కొత్తగూడెం క్రైం, జూన్ 11 - ప్రభాతవార్త:*
జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు రాబోయే బక్రీద్ పండుగ నేపద్యంలో కొత్తగూడెం పట్టణంలోని మత పెద్దలతో కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పీఎస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ... పండుగలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని సూచించారు. మత విద్వేషాలకు సంబంధించి ఎక్కడైనా గొడవలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ కరుణాకర్, ఎస్సైలు రవి, విజయకుమారి పాల్గొన్నారు.

## పట్టుకున్న రేషన్ బియ్యం గోదాంకు తరలింపు

*తల్లాడ, జూన్ 11, ప్రభాతవార్త*



లారీలో అక్రమంగా బియ్యం తరలిస్తుండగా ఇటీవల టాస్క్‌ఫోర్స్ పోలీస్‌లు పట్టుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు మంగళవారం వైరా ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు. దాదాపు 250 క్వింటాళ్ల బియ్యాన్ని సివిల్ సప్లై డిటి రాంచందర్, ఆర్ఐ కిరణ్ గోదాంకు తరలించారు.

## వడ్డే తులసమ్మకు నాయకుల నివాళి

*కారేపల్లి, జూన్ 11, ప్రభాతవార్త :*
కారేపల్లి మండల మాజీ ఎంపిపి, జడ్పీటిసి, వైరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ అత్త వడ్డే తులసమ్మ (90) విశ్వనాథపల్లి గ్రామంలో మంగళవారం మృత చెందారు. తులసమ్మ మృత దేహానికి ముత్యాల సత్యనారాణ, శ్రీ వేంకటేశ్వర దేవాలయ చైర్మన్ అడ్డగొడ ఐల్లయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయుకులు అజ్మీరా వీరన్న, తాతా వెంకటేశ్వర్లు పాల్గొనగా, సమాచారం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడాయా రాములు నాయక్, ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడాయా రాములు నాయక్, ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ ముత్యాల వెంకట అప్పారావు ను ఫోన్లో పరామర్శించారు.




# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని



భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహావాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీత ధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామ చంద్రస్వామి వార్లను చూస్తూ తరింపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## గర్భిణీ మహిళలకు రక్తదానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో భద్రాచలం పట్టణానికి చెందిన ఉప్పునూతుల నిఖిత అనే గర్భిణీ మహిళకు ప్రసవం అనంతరం వైద్యులు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని సూచించడంతో రక్తం కోసం గర్భిణీ బంధులు మదర్‌థెరిస్సా ట్రస్ట్‌ను ఆశ్రయించారు. దీంతో వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యుడు చందు ద్వారా బీ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి గర్భిణీ మహిళలను ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతను ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి అభినందించారు.

## గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులను కల్పించాలి

**-సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




భద్రాచలం డివిజన్‌లోని టీఎస్ ఆర్టీసీ బస్సు సర్వీసులను అదనంగా పెంచి గ్రామాలకు ప్రయాణ సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ అనుబంధ ప్రగతి శీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన మాట్లాడుతూ .. భద్రాచలం నుంచి దుమ్ముగూడెం మండలంలో గల కొత్తపల్లి, మారాయిగూడెం, లక్ష్మీనగర్ నుంచి నారాయణపేట, మారాయిగూడెం వరకు భద్రాచలం నుంచి వీ.ఆర్.పురం మండలం పోచారం వరకు, భద్రాచలం నుంచి పాల్వంచ మీదుగా అశ్వారావుపేట కావడిగుండ్ల గ్రామాలకు కొత్తగా సర్వీసులను వేయాల్సిన అవసరం ఉందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు కంగాల భూలక్ష్మి, డివిజన్ నాయకురాలు ఎస్.సుజాత, ఎస్కె మహిముల్లా, ఎస్కె షకీరా, తన్నీరు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం పంటలపై అవగాహన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో రైతు వేదిక నందు రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేతలచే రైతు నేస్తం పేరుతో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సోదరుల సలహాలు సూచనల దృశ్య మాధ్యమం ద్వారా అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. రాబోయే వానాకాలంలో వరి, వ్యవసాయ, అదిక సాంద్రత పద్ధతిలో పత్తిసాగు, సేంద్రియ వ్యవసాయంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధకులచే రైతులకు నేరుగా శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.శంకర్, ఏఈవోలు జేవిడి ప్రసాద్, రవితేజరెడ్డి, నాగవైష్ణవి, ఏడు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలి

చర్ల, ప్రభాతవార్త :




చర్ల మండలం కలివేరు గ్రామపంచాయతీలోని లింగాల కాలనీ గ్రామంలో సీఆర్‌పీఎఫ్ పోలీసు క్యాంపు ఎదురుగా ఉన్న సందులో కరెంటు స్థంబానికి కింది భాగంలో ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఉందని, ఎవరినా ఆ విద్యుత్ స్థంబాన్ని ముట్టుకునే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని కావున వెంటనే ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ చర్ల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ .. ఈ ట్రాన్స్‌ఫార్మర్ స్థంబానికి కింది బాగనే ఉండడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు అనేకమంది ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉందని, ఇది రహదారి కావడంతో ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నక్రమంలో అలసిపోయి పట్టుకుంటే కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉందని అన్నారు. కావున విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు ఇర్ప సమ్మక్క, మండల నాయకురాలు బొర్ర సమ్మక్క, రామలక్ష్మి, నాగమణి, ఇర్ప వెంకటేష్, కణితి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల, పాల్వంచ, ఇల్లందు ఆస్పత్రులకు డయాలసిస్ యూనిట్లు మంజూరు చేయడం చాలా సంతోషకరమని కనుబుద్ధి దేవా అన్నారు. ఒక్కొ ఆసుపత్రికి ఐదు మిషన్ల చొప్పున 15 డయాలసిస్ మిషన్లను ఏర్పాటు చేస్తూ ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. గత ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లా అభివృద్ధి నోచుకోలేదు. అభివృద్ధిలో జిల్లా వెనుక పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఒక్కొక్క ఆసుపత్రికి 5 యూనిట్ల చొప్పున మూడు ఆసుపత్రులకు 15 యూనట్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పెద్దలను కలిసి దుమ్ముగూడెం మండలానికి కూడా డయాలసిస్ కేంద్రం వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, ఉమ్మడి ఖమ్మం మంత్రుల తుమ్మల నాగేశ్వరరావుకి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్యకి, జిల్లాలోని ఉన్న నియోజకవర్గ ఎమ్మెల్యేలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మైనర్లకు వాహనాలు ఇచ్చి శిక్షకు గురికావద్దు

**-ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే డ్రైవింగ్ చేసిన వ్యక్తితో పాటు వాహన యజమాని సైతం న్యాయస్థానం ఎదుట హాజరు పరచడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తూ పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని తెలిపారు. ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి వారితో పాటు వాహన యజమానిని న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని, తద్వారా న్యాయస్థానం శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంటుందని అన్నారు. కాబట్టి ఇక నుంచైనా తల్లిదండ్రులు మైనర్‌లకు వాహనం ఇవ్వకూడదని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో టాయిలెట్ బ్లాక్ శంకుస్థాపన

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని బాలికోన్నత పాఠశాల నందు రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ భద్రాచలం లేక్ డిస్ట్రిక్ట్ మెయినాబాద్ సంయుక్తంగా నిర్మిస్తున్న టాయిలెట్ బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ మల్లాది వాసుదేవ్ మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది కార్యక్రమాలు నిర్వహిస్తుందని, దీనిలో భాగంగా రూ.8లక్షలతో ఈ టాయిలెట్‌ల బ్లాక్ నిర్మించడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ, ప్రోగ్రాం చైర్మన్ మునికేశవ్, కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి విద్యాసాగర్, మాజీ అధ్యక్షులు యశోద రాంబాబు, బ్రహ్మారెడ్డి, జకరయ్య, నాగేశ్వరరావు, వసంతరావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ బాలాజీ, అజీమ్, భద్రం, వంద వాసు, వరలక్ష్మి, విక్టోరియా, సీతారామరాజు, చలపతి, హర్షద్, బిల్డర్ ఆంజనేయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.6లక్షల విలువ గల అక్రమ కలప పట్టివేత

చర్ల, ప్రభాతవార్త ::

చర్ల మండలంలోని వద్దిపేట నార్త్ బీట్ నుంచి ఖమ్మంకు టిప్పర్‌లో తరలిస్తున్న టేకు కలపను ఫారెస్టు అధికారులు పట్టుకున్నారు. వద్దిపేట నుంచి టిప్పర్‌లో కలప రవాణా అవుతుందని సమాచారం అందుకున్న రేంజర్ ఉపేంద్ర సిబ్బందిని అప్రమత్తం చేశారు. టిప్పర్ చర్ల చేరుకున్న క్రమంలో తనిఖీ చేగయా టేకు దిమ్మలు కనిపించడంతో వాటిని స్వాధీనం చేసుకుని టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పట్టుకున్న కలప విలువ రూ.6లక్షలు ఉంటుందని రేంజర్ ఉపేంద్ర తెలిపారు.

# గిరిజన భూములకు రక్షణ కల్పించాలి

**-కోర్టులో ఉన్న భూములను పర్మిషన్ ఇచ్చిన కమిషనర్**

**-భూక్య శ్రీను కుటుంబాన్ని ఆదుకోవాలి**

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్**

*మహబూబాబాద్,జూన్11,ప్రభాతవార్త*

జిల్లాలో గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలని సేవాలాల్ సంఘం నాయకులు, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటి పరిధిలోని భూక్య శ్రీనుకు చెందిన భూములు కోర్టులో ఉండగా మున్సిపల్ కమిషనర్ అట్టి భూములకు పర్మిషన్ ఇవ్వడంతో మంగళవారం వివిధ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మున్సిపాలిటి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనిగపురం గ్రామ వీరారం తండాకు చెందిన భూక్య శ్రీను, వారి కుటుంబ సభ్యులకు వారసత్వంగా వచ్చిన భూముల సర్వే



నెంబర్లు 275,278,279 భూముల్లో వారికి 90ఎకరాలు ఉండగా వారి తాతలు 50ఎకరాల భూమిని అమ్ముకోగా మిగిలిన 40ఎకరాల భూమిలో కొంతమంది కబ్జాదారులు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించుకొని అట్టి భూముని కబ్జా చేశారని ఆరోపించారు. ఈ విషయంలో 2012లో కోర్టులో కేసు వేయగా గత ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌తో కుమ్మక్కై అట్టి భూములకు పర్మిషన్ ఇప్పించుకొని అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. కోర్టు కేసులో ఉండగా సదరు భూములకు పర్మిషన్ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి భూమిపై భూక్య శ్రీను పర్మిషన్ కోసం మున్సిపాలిటిలో ధరఖాస్తు చేసుకోగా అట్టి భూమి కోర్టు కేసులో ఉందని పర్మిషన్ ఇవ్వలేదన్నారు. అదే సర్వేనెంబర్‌లోని భూమిని వారికి ఎలా పర్మిషన్ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. భూకబ్జా దారులకు ఒక న్యాయం, గిరిజనులకు ఒక న్యాయమా గిరిజన ఐక్యసంఘాలు ప్రశ్నిం చాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇట్టి విషయంపై పూర్తి విచారణ చేపట్టి బాధితుడు భూక్య శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్ననాయక్, హనుమాన్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు రాములు ాయక్, గోరుసేన జిల్లా కార్యదర్శి బోడ హరిలాల్, భీమలాల్‌సింగ్,



భావసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పదిరోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తిచేయాలి

**-ఎంపివో పూర్ణచందర్‌రెడ్డి**

*మరిపెడ,జూన్11,ప్రభాతవార్త*



మంచినీటి సరఫరా ప్రక్రియకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పక్కాగా ఇంటింటి సర్వే జరుపాలని మండల పంచాయతీ అధికారి యడమల పూర్ణచందర్‌రెడ్డి గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరా ప్రక్రియకు గ్రామప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలోని సమస్యలు, లోపాలను క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఏ ఒక్క ఇల్లు విడిచిపెట్టకుండా అన్ని ఇళ్లను సర్వే చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో చాలా ఇళ్లకు నీరు అందడంలేదని పైప్‌లైన్ పగిలిపోయి నీరు వృదా అవుతుందని పిర్యాదులు వస్తున్నాయని అవి రాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి గ్రామకార్యదర్శి త్వరితగతిన సర్వే పూర్తిచేసి మిషన్ భగీరథ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. సర్వే నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి, వ్యవసాయశాఖ ఏఈవోలు, గ్రామీణ అభివృద్ధి క్షేత్రస్థాయి సిబ్బంది, అంగన్వాడి సూపర్‌వైజర్‌ల సమన్వయంతో పనిచేయాలన్నారు. సర్వేలో ఇంటి యజమాని పేరు, చిరునామ, ఆధార్‌నెంబర్, ఫోన్ నెంబర్, నల్ల ఫొటోలను మొత్తం 11రకాల వివరాలను తీసుకుంటారని తెలిపారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శులు ఉన్నారు.

## కురవి బిజెపి పార్టీలో సంబరాలు

*కురవి,జూన్11,ప్రభాతవార్త*



కేంద్రంలో మూడవసారి నరేంద్రమోడి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసి అధికారం చేపట్టడంతో మండలంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. టపాకాయాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో దేశం సుభిక్షంగా ఉండబోతుందని వారు అన్నారు. ఈ సంబరాల్లో పాల్గొన్న వారిలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొణతం పెంటయ్య, మండల ప్రధాన కార్యదర్శి కోడి రామకృష్ణ, బుక్క శంకర్రావు, వెంకటేష్, కాశి, సుమన్, రాంజి, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రా పద్ధతిలో విద్యార్థుల ఎంపిక

*మహబూబాబాద్,జూన్11,ప్రభాతవార్త*



బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం-2024-25కు గాను డ్రా పద్ధతిలో మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో అధనపు కలెక్టర్‌లు లేనిన్‌వత్స వ్‌టోప్పో, డేవిడ్‌ల సమక్షంలో విద్యార్థుల చేత డ్రా తీయించి సీట్లు ఎంపిక చేశారు. ఈ మేరకు 1వ తరగతి నాన్ రెసిడెన్షియల్‌కు గాను 47సీట్లకు గాను, అద్దెవిదంగా 5వ తరగతి రెసిడెన్షియల్‌లో 50సీట్లకు గాను 37ధరఖాస్తులు రాగా డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆర్.బాలరాజు, సోషల్ వేల్ఫేర్ ప్రిన్సిపల్, విద్యార్థుల తల్లిదండ్రులు, సంఘ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

**-ఎఫ్‌ఎంఎంఎస్‌ఎస్ కోఆర్డినేటర్ శిరీష**

*మరిపెడ,జూన్11,ప్రభాతవార్త*




మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలని ఎఫ్‌ఎం ఎంఎస్‌ఎస్ మండల కోఆర్డినేటర్ నిరుడు శిరీష అన్నారు. మంగళ వారం మండలంలోని వీరారం గ్రామంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని, చిన్నపిల్లల కిడ్నాపర్‌లను గుర్తించి ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల ప్రమాధ సమయంలో హెల్ప్‌లైన్ నెంబర్లు 100,1098,181,1930 నెంబర్లకు డయల్ చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సును సద్వినియోగం చేసుకోవాలని ఈ ప్రయాణాన్ని దుర్వినియోగం చేసుకొని మహిళా లోకానికి చెడ్డపేరు తీసుకరావోద్దన్నారు. మహిళలు స్వతంత్ర్యంగా ఆర్థిక సాలంబన కోసం పాడుపడాలని బ్యాంకుల నుండి రుణాలు పొంది పిల్లల ఉన్నత చదువుల కొసం ఖర్చుచేయాలని తద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శ్రీవాణి, ఆయమ్మ నాగలక్ష్మి, సుగుణ, దేవిసుగుణ, ఏకమ్మ, శిరీష, శైలజ, నాగమణి, నర్సమ్మ, భవాని, వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులపై దాడిచేసిన విడిసిలపై కఠిన చర్యలు తీసుకోవాలి

*నర్సంపేట, జూన్ 11, ప్రభాతవార్త*

నిర్మల్ జిల్లా తానూర్ మండలం మహాలింగిలో గౌడ కులస్తులపై దాడి చేసిన విడిసిలపై కఠిన చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.కల్లు వ్యాపారం కోసం విడిసి(విల్లెజ్ డెవలప్మెంట్ కమిటీ)కి సంవత్సరానికి 4.5 లక్షలు ఒప్పందంతో గీత కార్మికులు చెల్లించారు.ప్రస్తుతం 8లక్షలు ఇస్తేనే వ్యాపారం చేయాలని,లేని పక్షంలో కల్లు అమ్ముకోకూడదని విడిసి ఆంక్షలు పెట్టడంతో బాధితులు అంత డబ్బులు చెల్లించలేమని తెలిపారన్నారు.విడిసి సభ్యులు కల్లు వ్యాపారం చేయొద్దని చెప్పడంతో వ్యాపారం బంద్ చేసి చెట్లు ఎక్కి కల్లు అమ్ముకొని జీవనం సాగిస్తుంటే అది కూడా సహించని విడిసి పెద్దలు అడ్డుకున్నారని పేర్కొన్నారు.గ్రామంలో విడిసి సభ్యులు మరలడబ్బులుచెల్లించలేమని చెప్పి న గౌడ కులస్తులపై ఆగ్రహం చెందిన విడిసి సభ్యులయిన కృష్ణ పటేల్, గిరి నారాయణ, జరికోట పోశెట్టి, మారుతీతో పాటు మరో 10 మంది గీత కార్మికుల ఇండ్లపై దాడులు చేయడం జరిగిందని,ఈ దాడిలో సాయి నాథ్ గౌడ్ గాయపడటం జరిగిందన్నారు.ఇప్పటికైనా గీత కార్మికులపై దాడులు చేసిన విడిపి సభ్యులపై కేసులు నమోదు చేసి కఠినం గా శిక్షించాలని,గీత కార్మికులకు న్యాయం చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి



*నర్సంపేట, జూన్ 11, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఏబీఎస్‌ఎఫ్, ఏఐఎస్‌ఎఫ్, పీడీఎస్‌యు ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన సంఘాల నాయకులు బొట్ల నరేష్, దిడ్డిప్రార్థసారథి, అల్వాల నరేష్‌లు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో పీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రహేత్వ నియమాలు పాటించకుండా జిల్లాలోని ఉన్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్లో మెడికల్ ఐఐటి డీజీ, టెక్నో పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా జిల్లా ప్రైవేటు

పాఠశాలలో ప్రభుత్వ నియమాలు పాటించకుండా పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, టైలు, షూలు, విక్రయించవద్దని జిల్లా కలెక్టర్‌కి విన్నవించారు.

## ముగిసిన ప్రజానాట్యమండలి శిక్షణా తరగతులు



*కురవి,జూన్11,ప్రభాతవార్త*

మండలంలోని తట్టుపల్లి గ్రామంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిసాయని ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నర్సింహ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 20జిల్లాల నుండి సుమారు 150మందికి పైగా ప్రతినిధులకు రాజకీయ విద్యను బోధించామన్నారు. ప్రజా కళాకారుడు ఎలా ఉండాలి, శాస్త్రీయ ఆలోచన, కళా పుట్టుక పరిణామం, మతోన్మాదం, ప్రస్తు రాజకీయాలు, సోషల్ మీడియాలో కళాకారుల పాత్ర, ప్రజానాట్యమండలి ఉద్యమచరిత్ర, నిర్మాణం కర్తవ్యాలు అనే అంశంపై బోధించినట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

*కారేపల్లి, జూన్ 11,, ప్రభాతవార్త :*
సింగరేణి మండలం కొత్తూరూ తండా గ్రామంలో గల సీతారామచంద్రస్వామి దేవాలయములో ద్వితీయ వార్షికోత్స వ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణం మంగళవారం జరగగా ఈ వేడుకను తిలకించటానికి భారీగా భక్తులు తరలివచ్చారు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేకనిర్వహణ కమిటీ ఎండోమెంట్ శాఖ



ఇన్చార్జి ఈవో కే వేడుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్స వాల



సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలను ఆలయ పూజారి బానోత్ రవీందర్ పర్యవేక్షణలో నిర్వహించారు గణపతి పూజతో ప్రారంభమై విశ్వసేన పూజ పంచ కావ్య ఆరాధన ప్రాసన నిత్య హోమ ధ్వజ అవరోహణము పూర్ణాహుతి అర్చన అనంతరం అభిజిత్ సమూతమున వారికి శ్రీ సీతారామ చంద్రుల వారికి సీతమ్మ తల్లి తో ఘనంగా కళ్యాణం నిర్వహించారు ప్రత్యేక హోమం కార్యక్రమంలో సురేష్ స్వామి శిరీష జరపల నెహ్రూ సంధ్య దారావత్ ఏరియా సరోజా బానోత్ రమేష్ మౌనిక దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని దాతలు బానోతు రవీందర్ సురేష్ స్వామి ల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఉత్స వ విగ్రహమూర్తులతో గ్రామోత్స వాన్ని పురవీధుల్లో నిర్వహించారు అనంతరం ఉత్స వ విగ్రహకులు లాకావత మోహన్ దారావత్ నాగేంద్రబాబు ధారావత్ హిరాలాల్ ధారావత్ అంజయ్య బానోత్ వీదభద్రు ఇస్లావత్ యువరాజ్ సాపావట్



సుక్య బానోతు నాగరాజు లక్ష్మణ్ రాజు నాయక్ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడులు సమస్యలకు నిలయాలు

## - పూర్తిస్థాయిలో బడులకు చేరని పుస్తకాలు -పర్యవేక్షణ కరువైన ప్రభుత్వ పాఠశాలలు

### ఉపాధ్యాయులు స్థానికంగా నివసించాలి

*కారేపల్లి, జూన్ 11, ప్రభాతవార్త :*
ప్రభుత్వ పాఠశాలలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. నిధుల కొరతతో కనీస సౌకర్యాలు కొరవడటంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మన ఊరు మన బడి, కింద చేపట్టిన పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మండలంలో మన ఊరి మనబడి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా 24 పాఠశాలలలో మాత్రమే పూర్తిస్థాయి వసతులు ఏర్పడ్డాయి ఇకపోతే చాలా పాఠశాలల్లో విద్యార్థులకు మూత్రశాలలు, మరుగుదొడ్డు, తాగునీటి వసతి లేక తంటాలు పడుతున్నారు. మండలంలో 86 ప్రభుత్వ పాఠశాలలో 4200 మందికి పైగా విద్యార్థుల



హాజరు శాతం గణనీయంగా తగ్గుతుంది ఇకపోతే ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు స్థానికంగా నివసించకపోవడంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి రోజువారి రాకపోకలు కొనసాగించడంతో అనేక పాఠశాలల్లో సమయపాలన పాటించడం లేదని విమర్శలు వస్తున్నాయి, గతంలో ప్రభుత్వ పాఠశాలలకు మండల విద్యాశాఖ అధికారులు తరచుగా ఇన్స్పెక్షన్ చేస్తుండడంతో విద్యా ప్రణామాలు మెరుగ్గా ఉండేవి అయితే నేడు మండల విద్యాశాఖ అధికారికి మూడు మండలాలు బాధ్యతులు చేపట్టడం తో సంవత్స రంలో అనేక పాఠశాలల్లో పర్యవేక్షణ లేకపోవడం స్పష్టంగా కనుబడుతుంది కాగా ప్రస్తుత విద్యా సంవత్స రంలో మండలానికి విద్యార్థుల కోసం 21500 పుస్తకాలు అవసరం ఉండగా మండల విద్యాశాఖ వద్ద 16478 పుస్తకాలు మాత్రమే వాటిలో ఉన్నాయి సకాలంలో అన్ని పుస్తకాలు విద్యార్థులకు పంపిణి జరిగేలా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు మండలంలో పాఠశాలల పనితీరు మెరుగుపడాంటే ఉపాధ్యాయులు స్థానికంగా నివసించడంతో పాటు విద్యాశాఖ తరచూ పాఠశాలలను సందర్శించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల పనితీరు బాగుంటుందనేది విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు.

# కబ్జాకు గురవుతున్న ధర్మారావుపేట చెరువును అధికారులు కాపాడాలి

-చెరువు భూమిని వ్యవసాయ భూమిగా మారుస్తున్న ఏ దళాలు

-ఎకరాన 30 వేలు ఇస్తే సింగరేణి కింద పోతుందని హామీ

-చెరువు భూమిని కాపాడాలంటూ గ్రామస్తుల వేడుకోలు

*గణపురం, జూన్ 11, ప్రభాతవార్త*
మండలంలోని ధర్మారావుపేటలోని ఊర చెరువు ను కొంతమంది కబ్జాదారులు వ్యవసాయ భూమిగా మార్చి కబ్జాకు పాల్పడుతున్నారని ధర్మారావుపేట గ్రామస్తులు మంగళవారం ఆరోపించారు. గత 20 సంవత్స రాలుగా అధికారులకు ప్రభుత్వ పాలకులకు గ్రామ చెరువును కాపాడాలని చెప్పినప్పటికి ఎలాంటి




స్పందన చూపించకపోవడంతో ప్రతి ఏటా కొంత చెరువు శిఖం భూమిని వ్యవసాయ భూమిగా మారుస్తూ చెరువు విస్తీర్ణాన్ని కబ్జా చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే దాదాపు 30 ఎకరాల చెరువు శిఖం కబ్జాకు గురైందని రైతులు, ధర్మారావుపేట గ్రామస్తులు మంగళవారం చెరువును సందర్శించి అవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... ధర్మారావుపేట చెరువు శిఖం భూములను వ్యవసాయ భూములుగా మార్చి సింగరేణి అధికారులకు వ్యవసాయ భూమిగా రికార్డ్ లో ఎక్కిస్తూ కబ్జాదారులు డబ్బులు తీసుకుంటున్నారని తెలిపారు. రైతులే తమ భూములను తీసు కోవాలని కొంతమంది అధికారులకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి సర్వే చేయించి కబ్జాకు పాల్గొన్నారు. కొంత మంది దళారులు చెరువు భూమిగా మరి కొంతమంది దళారులు చెరువు భూమిని అధికారుల చుట్టూ తిరుగుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక రెవెన్యూ అధికారులు స్పందించి ఊర చెరువు కబ్జాకు గురి కాకుండా పాల్పడిలా చర్యలు తీసుకొని, చెరువు విస్తీర్ణాన్ని సర్వే చేసి బౌండరీలు నిర్వహించి చెరువుని కాపాడాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ల స్వామి, బాపని రాజయ్య, పాలకుర్తి సుభాష్, బెనికి రాజు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు



*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త11:*
వర్షాకాలం ప్రారంభం కావటంతో పట్టణంలో ప్రధాన కేంద్రాలతోపాటు, నివాస ప్రాంతాల్లో పెరిగిన చెత్తా, చెదారం, పిచ్చిమొక్కలను తొలగించేందుకు మున్సిపాల్టీ అధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్యా పనులు చేపట్టినట్లు మున్సి పల్‌చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగ అయనమాట్లాడుతూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకోని పట్టణంలో ఈ స్పెషల్ డ్రైవ్‌నిర్వహిస్తునట్లు తెలిపారు. పట్టణ ప్రజలు తమ వంతు కర్తవ్యంగ తప్పసరిగా వారు నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అయన వెంట మున్సి పల్ సానిటేషన్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

### మాబడిలో మీ పిల్లలను చెర్పించండి



*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త11:*
పాఠశాలలు పునంప్రారంభం అవుతున్న సందర్భంగ రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలతో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు బడిబాట కార్యక్రమానన్నిచేప్పటింది. అందులో భాగంగ పట్టణంలోని స్టేషన్ బస్తీ పాఠశాల అధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఉపాద్యాయలు వీధులవెంట తిరుగుతు బడిఈడు పిల్లలు పాఠశాలలోఉండేలు తల్లిదండ్రులు చోరచుపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కలిపించే సదుపాయాలనువివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బుచ్చయ్య, అంగన్‌వాడీ టీచర్ ఉమాదేవి, కృష్ణ, ప్రియా, ఖాజా, కోటేశ్వరరావు, శివ, సత్యవతి, రాములమ్మ, సూ జాత తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ కళారత్న అవార్డును అందుకున్న గడ్డం



*రేగొండ, జూన్ 11, ప్రభాతవార్త*
కోనరావుపేట గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం కనుకయ్య కళారత్న నేషనల్ అవార్డు అందుకున్నారు. గడ్డం కనుకయ్య యక్షగాన కళా రంగంలో 30 సంవత్స రాలుగా కళా ప్రదర్శనలు చేస్తున్నారు. భ్రుత్వ సంక్షేమ పథకాలపై ప్రదర్శనలు ఇస్తున్నారు. కళారంగంలో విశేషమైన కృషి చేసిన గడ్డం కనుకయ్య ఎకళారత్న నేషనల్ అవార్డును గడ్డం కనకయ్యకు అవార్డు రావడం పట్ల స్థానిక సింధు యక్షగాన కళాకారులు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి



*కామేపల్లి, జూన్ 11 ప్రభాతవార్త:*
కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు డిమాండ్ చేశారు.కామేపల్లి సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం పింజరమడుగు గ్రామంలో సీనియర్ నేత వింజం నాగభూషణం అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని కోరారు.ఇందిరమ్మ ఇల్లు సొంత స్థలాలపై ఇవ్వాలని, పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని, రైతులకు రుణమాఫీ తక్షణమే చేయాలని కోరారు.ఉపాధి హామీ కార్మికులకు రోజుకి 600 ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి, బాదావత్ శ్రీనివాస్, ఏర్పుల శాంతయ్య, కాటినేని కృష్ణమూర్తి, అడప ఉపేందర్, కిన్నెర రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాల తర్వాత కలిసిన స్నేహబంధం

**-అలనాటి తరగతిగది ముచ్చట్లతో మురిసిన బాల్య స్నేహితులు**

*మల్లార్‌రావు, జూన్ 11, ప్రభాతవార్త*
మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 1993-94 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత చదివిన బడిని, చదువు నేర్పిన గురువులను కలిసి మురిసి పోయారు. అలనాటి తరగతి గదిలో జరిగినా అనేక సంఘటనలు గుర్తు తెచ్చుకొని సంబరపడ్డారు. తమకు చదువు నేర్పిన గురువులను సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. జీవితంలో ఎంత ఎదిగినా ఎక్కడ ఉన్నా చిన్ననాటి స్నేహం, బాల్య స్మృతులు చాలా గొప్పవని భావోద్వేగానికి లోనయ్యారు. ఇంత చక్కటి కార్యక్రమానికి ముందు నడిచి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బొంతల రాజ్యలు, పైడాకుల సంపత్, కుంట సదానందం, వేముల సదానందం మరియు ఇతర మిత్రులకు సహజ మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీడీవో శ్యాంసుందర్ హాజరయ్యారు.

## నకిలీ విత్తనాలు అమ్మే ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలి



*చెన్నారావుపేట, జూన్ 11, ప్రభాతవార్త*
రైతు లకు జీలుగులు, పెసర్లు అదరు కోట అందించా లని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నకిలీ విత్తనాలు అమ్మే ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మండల అగ్రికల్చరల్ అధికారికి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు జీలుగులు పెసర్లు అదనపు కోట అందించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.రైతులకు సబ్సీడీ కింద వచ్చే వ్యవసాయ పనిముట్లు పరదాలు,పంపులు,నాగాండ్లు అందించాలని అన్నారు.నకిలీ విత్తనాలు అమ్మే ఫర్టిలైజర్ షాపులపై దర్యాప్తు చేయాలని ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు అమ్మే షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులకు పంటలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని,భూసార పరీక్షలు నిర్వహించుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.

## పేటలో దారా రమేష్ ప్రచారం



*అశ్వారావుపేట రూరల్, జూన్ 11 ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న దారా రమేష్ మంగళవారం అశ్వారావుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో పట్టణంలో డిస్ట్రిక్, స్టేట్ కౌన్సిలర్‌లతో పాటు పలువురిని కలుసుకున్న ఆయన బ్యాలెట్ నెంబర్ 1లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను జిల్లా ఆర్యవైశ్య భవన నిర్మాణం కోసం రూ.6లక్షలు ఇస్తానని, 60రోజులలో స్థల సేకరణ చేస్తానని, ఇతర సమస్యలు పరిష్కరిస్తానని పేర్కొన్నారు. తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## పామాయిల్ సాగుదారుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి



*అశ్వారావుపేట రూరల్, జూన్ 11 ప్రభాతవార్త:*
ఈనెల 15న ఎఐకెఎస్ అనుబంధ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అశ్వారావుపేటలో నిర్వహించే పామాయిల్ సాగుదారుల రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని సంఘ రాష్ట్ర నాయకులు అన్నవరపు సత్యనారాయణ కోరారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టను గెలలకు కనీస మద్దతు ధర రూ.20వేలు ఇచ్చే విధంగా, సాగుదారులకు అందించే రాయితీలు, రుణ సదుపాయాలు, సాగుపై శాస్త్రీయ అవగాహన, ఉద్యానశాఖ నిపుణులచే నిశిత పర్యవేక్షణ ఆయిల్‌పాం పరిశోధన కేంద్రం ఏర్పాటు దిశగా తీర్మానాలు ఉంటాయని తెలిపారు. ఈ సదస్సుకు ఎఐకెఎస్ కేంద్రకమిటి సభ్యులు జూలకంటి రంగారెడ్డి, రైతుసంఘ రాష్ట్ర అద్యక్షులు పోతినేని సుదర్శనరావులు ఈ సమావేశానికి హాజరౌతారని అన్నారు. కావున రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొక్కెరపాటి పుల్లయ్య, కొండబోయిన వెంకటేశ్వరరావు, దొడ్డా లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సరుకులు వితరణ



*అశ్వారావుపేట రూరల్, జూన్ 11 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని గోపన్నగూడెం గ్రామంలో ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి సరుకులు అందజేశారు. మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చౌదరి వారికి కూరగాయలు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కణితి ప్రసాద్, సురేష్, పండు, కబడ్డీ రామయ్య, వసంతరావు, వెంకటేశ్వరావు, శంకరావు, మంగారావు, గోసయ్య, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## మద్యాహ్న భోజన కార్మికులకు వెంటనే పెండింగ్ వేతనాలు, బిల్లులు విడుదల చేయాలి






*దమ్మపేట, జూన్ 11 ప్రభాతవార్త:*
మద్యాహ్నభోజన కార్మికులు పెండింగ్‌లో ఉన్న బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మందలపల్లి సుందరయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యాహ్నభోజన కార్మికులకు వంట నిర్వహణకు కట్టెలకు గాని, గ్యాస్‌కు గాని ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా కేటాయించలేదని అన్నారు. దీంతో వంట కార్మికులకు గ్యాస్, కట్టెలకు తడిసిమోపడవుతుందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమౌతున్నప్పటికి గత సంవత్సరం పెండింగ్‌లో బిల్లులు నేటికి విడుదల చేయక పోవడం దుర్మార్గమైన చర్య అని ఇలాంటి పరిస్థితుల్లో వంట నిర్వహణ ఎలా సాధ్యపడుతుందని అన్నారు. ప్రభుత్వ హామీ మేరకు మద్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలని, గ్యాస్‌కు కోడిగ్రుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం మద్యాహ్నభోజన కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షురాలిగా సున్నం ఈశ్వరమ్మ, చాపా అరుణ, కోశాధికారిగా కుంటా జ్యోతి, కార్యదర్శివర్గ సభ్యులుగా మంగ పోతిని, ఈశ్వరమ్మ, శ్రీలత, సుజాత, చాంద్‌బి, రైతు సంఘ నాయకులు దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## పిల్లల భవిష్యత్‌కు భరోసా ప్రభుత్వ బడులు

*అశ్వారావుపేట రూరల్, జూన్ 11 ప్రభాతవార్త:*
పిల్లల భవిష్యత్‌కు భరోసా ప్రభుత్వ బడులు అని అశ్వారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు హరిత పేర్కొన్నారు. మంగళవారం కాంప్లెక్స్ పరిధిలోని నెహ్రూనగర్, బిసి కాలనీలో జరుగుతున్న బడిబాట కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ క్రమంలో బడిబాట సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో ఎన్నో అవకాశాలు కల్పించబడుతున్నాయని, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా లేని విధంగా ప్రభుత్వ బడులలో డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారని, సైన్స్ ల్యాబ్, గ్రంధాలయాలను ఉన్నతంగా ఆధునీకరించి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. కావున వీటిని వినియోగించుకొని పిల్లల భవిష్యత్‌కు భరోసా ఇవ్వాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం విద్యార్థుల ఇళ్ళకు వెళ్ళి బడిబాట కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బేబిపద్మ, శ్రీనివాసరావు, కట్టా శ్రీను, హరిబాబు, వెంకటేశ్వర్లు, సిఆర్‌పి సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు పాల్గొన్నారు.

## నేడు బడిబాట లో పాల్గొననున్న ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, జూన్ 11 ప్రభాతవార్త:*
నేడు అనగా బుధవారం దమ్మపేట మండలంలో జరిగే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొననున్నారు. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే బడిబాట కార్యక్రమంలో జారె పాల్గొననున్నారని కావున నాయకులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాలని కోరారు.

# నేటి నుంచి మోగనున్న బడిగంట




- వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం
- ఇక పాఠశాలల్లో పండుగ వాతావరణం
- తొలిరోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ
- మామిడి తోరణాలతో ముస్తాబైన పాఠశాలలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 11 - ప్రభాతవార్త:**

వేసవి సెలవుల అనంతరం బుధవారం నుంచి పాఠశాలల బడిగంట మోగనుంది. సుమారు నెలరోజులకుపైగా మూతపబడిన పాఠశాలలు నేటితో తెరుచుకోనున్నాయి. తొలిరోజు పండుగ వాతావరణంలో పాఠశాలలు తెరచుకోనున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులం తా బడులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాతమికోన్నత, ఉన్నత పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడనున్నాయి. ఆంగ్ల మాధ్యమంలో కూడా విద్యాబోధన జరుగుతుం డటంతో విద్యార్థుల అడ్మీషన్ల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోందని చెప్పవచ్చు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు జిల్లాలో అన్ని పాఠశాల్లో పూర్తిగా ఈ ఏడాది నుంచి ఇంగ్లీష్ మీడియం విదానయబోధన చేయనున్నారు. దీంతో విద్యార్థుల్లో నూతనో త్సాహం కలిగించే విధంగా పాఠశాలలను తోరణాలు కట్టి పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేయనున్నారు. తొలిరోజు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే పాఠశాలల్లోని తరగతి గదులను పంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బందితో శుభ్రం చేయించారు. పాఠశాల ఆవరణ అంతా శుభ్రం చేయించి విద్యార్థుల కోసం అందంగా ముస్తాబు చేశారు. మామిడి తోరణాలు కట్టి పండుగ వాతావరణంలో పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు సాదర స్వాగతం పలికేందుకు ఉపాధ్యాయులు సంసిద్ధమయ్యారు.

**- పండుగ వాతావరణంలో పాఠశాలలో తెరవాలి : డీఈవో వెంకటేశ్వరచారీ**



2024-25 విద్యాసంవత్సరం ప్రారంభం సం దర్భంగా ఎం ఈ ఓ లు, హెచ్ఎంలకు కాం ప్లెక్స్ హెచ్ ఎంలు, టీచ ర్లకు నూతన విద్యా సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అన్ని పాఠశాలలను పండుగ వాతావరణంలో తెరవాలి. విద్యార్థుల్లో నూతనోత్సాహం కలిగించే విధంగా పాఠశాలలను తోరణాలు కట్టి పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలి. ఎన్రోల్మెంట్ డ్రైవ్లో భాగంగా ఈ నెల 19వ తేదీ వరకు బడిబాట ఉంటుంది.

# సింగరేణి కారుణ్య నియామకాలకు వయో పరిమితి సడలింపు

**కొత్తగూడెం సింగరేణి, జూన్11 - ప్రభాతవార్త:**

సింగరేణిలో కారుణ్య నియామకాలకు గరిష్ట వయోపరిమితిని పెంచు తున్నట్లు సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ఎన్.బలరామ్ తెలిపారు. సంస్థలో పనిచేస్తూ మృతిచెందిన, వైద్యపరమైన కారణాలతో ఉద్యోగానికి అన్ఫిట్ అయిన కార్మికుల వారసులకు ఇచ్చే ఉద్యోగాలకు గరిష్ఠ వయోపరిమితి ఇప్పటి వరకు 35సంవత్సరాలు కాగా, ప్రస్తుతం దానిని 40యేళ్ల పెంచుతూ ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. గరిష్ట వయోపరిమితిలో సడలింపు లేకపోవడంతో అనేక మంది కారుణ్య నియామకాలను కొల్పోయారన్నారు. కోవిడ్ సమయంలో రెండేళ్లపాటు బోర్డు మెడికల్ను నిర్వహించకపోవడంతో వయోపరిమితిని దాటివారు అనేకులు తమకు అవకాశాన్ని కల్పించాలని అభ్యర్థిస్తున్నారని, సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఈ అంశంపై హైదరాబాద్లో బదిలీ వర్కర్లకు నియామక ఉత్తర్వులు ఇస్తున్న సమయంలో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తగిన నిర్ణయం తీసుకోవాలని చేసిన సూచనపై బోర్డు డైరెక్టర్ల సమావేశంలో చర్చించి సానుకూల నిర్ణయాన్ని తీసుకున్నట్లు ప్రకటించారు. గరిష్ఠ వయోపరిమితి సడలింపు నిర్ణయం 2018, మార్చి9 నుంచి అమలు చేస్తున్నామన్నారు. ఈ నిర్ణయానికి 2018 నుంచి ఎదురుచూస్తున్న 300 మందికి తక్షణమే లబ్ది జరుగుతుందన్నారు. ఉద్యోగానికి బదులుగా ఏకమొత్తంగా సోమ్మును తీసుకున్నవారు, అర్హుడైన మరో వారసుడు ఉద్యోగాన్ని పొందిన సందర్భంలో ఈ నూతన సవరణ మేరకు ఉద్యోగాన్ని పొందే అవకాశం లేదన్నారు. పాతగరిష్ఠ వయోపరిమితి నిబంధన ప్రకారం ఉద్యోగం పొందని వారు, సంస్థ నుంచి ఎటువంటి సెటిల్మెంట్ జరగని కేసులకు ఈ నూతన నిబంధనలు వర్తిస్తాయన్నారు. ఈ నిర్ణయంపై గుర్తింపు, ప్రాతినిధ్యసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు.


# గృహజ్యోతి అందక వినియోగదారుల పాట్లు

## కంప్యూటర్ సిబ్బంది నిర్లక్ష్యం

**దమ్మపేట రూరల్ ,జూన్ 11 ప్రభాతవార్త :**

ఉచిత ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం అందజేస్తున్నప్పటికీ వాటిని కంప్యూటర్ ద్వారా అప్లోడ్ చేసే కంప్యూటర్ సిబ్బంది మాత్రం నిర్లక్ష్యం వహించడంతో వినియోగదారులు పడరాని పాట్లు పడుతున్నారు. అర్హత ఉన్నాగానీ ఉచిత పథకాలను పొందలేక నిరుత్సాహంతో అనేక ఇబ్బంధులు ఎదుర్కొంటున్నారు. దీనంతటికీ కారకులెవరంటే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది మాత్రమే అంటున్నారు బాదితులు. రోజూ కూలికి వెళితేగానీ పూట గడవని నిరుపేదలకు వందల రూపాయలలో విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. అత్యంత ధనవంతులకు మాత్రం ఉచిత పథకాలు వర్తిస్తున్నాయి. ఈ తేడా ఎక్కడ ఉంది. క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన కంప్యూటర్ సిబ్బంది సక్రమంగా పనిచేయకపోవడంవల్లనే అంటూ భాదితులు ఆరోపిస్తున్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఏఏ పథకాలు పొందాలని కోరుతున్నారో వాటిని మాత్రమే కంప్యూటర్ లో అప్లోడ్ చేయమని లబ్దిదారుల పూర్తి వివరాలను తెలుపుతూ ప్రజా పాలన దరఖాస్తులను క్యాంపుల ద్వారా సేకరించారు. వాటి గురించి






ఎన్నో చర్చలు, మాక్ ప్రాక్టీస్లు, శిక్షణా తరగతులు ఇలా అనేక విదాలుగా సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. వాటిని ఏమా త్రం లెక్కచేయకుండా అప్లోడ్ చేసే సమయంలో అత్యంత నిర్లక్ష్యంతో చేయడం మూలానా ప్రతిరోజూ మండల కార్యాలయాల చుట్టూ అమాయకులు ఇప్పటికీ తిరుగుతునే ఉన్నారు. దీనిని తక్కువగా అంచనా వేస్తే పాలకులు పప్పులో కాలేసినట్లే అంటున్నారు బాధితులు. ఎందుకంటే అర్హత ఉండి కూడా ఉచిత విద్యుత్ పొందకపోతే అది పూర్తిగా ప్రభుత్వ తప్పిదమే కదా, ప్రజా ప్రతినిధులు బాదితుల గోడు పట్టించుకోకపోతే మళ్ళీ తిరోగమనం చవిచూడాల్సి వస్తుందంటున్నారు.ఒక సారి ఆధార్ నంబర్ తప్పు, మరొక సారి మీటర్ నంబర్ తప్పు, ఇంకోసారి ఆధార్తో ఫోన్ నంబర్ లింక్ కాలేదంటూ, ఆన్లైన్ పనిచేయడం లేదంటూ ఏదో ఒక షాకుతో బాదితలు మాత్రం రోజూ కార్యాలయాల చుట్టూ తిరుగుతునే ఉన్నారు. అంతేగాక ఇచ్చిన జిరాక్స్ కాగితాలు కనిపించడం లేదు, మరొక సెట్ తీసుకురావాలంటూ బాదితులపై మరికొంత అధిక భారం వేస్తూ తాత్కాలిక ఆనందాన్ని పొందుతున్నారని బాదితులు గొల్లుమంటున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని బాదితులు కోరుతున్నారు.

# దశాబ్ది నిరీక్షణకు తెర

## సాకారం కానున్న పేదింటి గృహ స్వప్నం

**దమ్మపేట,ఏజెన్సీ,జూన్,11,ప్రభాతవార్త ;**



పేద,మధ్యతరగతి సొంతింటి స్వప్నం దశాబ్ది నిరీక్షణ తరువాత సాకారం కానుందా! దమ్మపేట మండల పరిధిలోని బడుగు, బలహిన,మధ్యతరగతి వర్గల ప్రజలు తమ సొంతింటి స్వప్నం కోసం దశాబ్ది కాలంగా ఎదురు చూస్తున్నారు.జూన్ 2,2014న తెలంగాణ రాష్ట్రం ఏర్పాడింది. ఆనాడు కొత్తగా ఏర్పాడిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కెసిఆర్ డబుల్ బెడ్రుం ఇళ్ళకు శ్రీకారం చుట్టారు.దశాబ్ది కాలం పాటు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రుం ఇళ్ళ నిర్మాణం పేరుతో ప్రజలకు నిరాశ మిగిల్చింది.గ్రామానికి 25 ఇళ్ళ చోప్పున నిర్మించి అవి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి పదేళ్ళ కాలం సరిపోయింది.దీనితో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణంతో ఎక్కువ మందికి కుటుంబాలకు లబ్ది చేకూరలేదు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగతనేత వైయస్ రాజశేకర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపట్టారు.ఆనాడు అన్ని కులాలవారికి స్థలం లేనివారికి స్థలంతోను,స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చేపట్టి ఎక్కువ మంది కుటుంబాలకు సొంతింటి స్వప్నం నెరవేర్చారు.2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాలు చేపడతామని ఎన్నికలలో హామినిచ్చింది.ఎన్నికల తరువాత కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో ప్రజలు 6 గ్యారంటీల దరఖాస్తులో స్థలం కోసం కొంతమంది,స్థలం ఉండి ఇల్లు లేనివారు ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడిన నాటి నుండి పార్లమెంట్,ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ మలులో ఉంది దీనితో ప్రభుత్వం ఎటువంటి పనులను చేపట్టలేదు.ఎన్నికలు ఫలితాల తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాలు చేపడతామని నియోజక వర్గనికి 3500 చోప్పున మంజురు చేసి ప్రతి పేద,మధ్య తరగతి కుటుంబాలకు సొంతింటి స్వప్నం నెరవేరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రకటనతో దశాబ్దికాలంగా తమ సొంతింటి కల నెరవెరుతుందని అశతో ఎదురు చేస్తున్నారు.మండల పరిధిలోని గ్రామ ప్రజలు సొంతింటి స్వప్నం ఈ ప్రభుత్వంలో నెరవేరుతుందో లేదో వేచి చేడాల్సిందే.

# జిల్లాలో ఇద్దరు సీఐల బదిలీలు

**కొత్తగూడెం క్రైం, జూన్ 11 - ప్రభాతవార్త:**

మల్టీ జోన్ వన్ పరిధిలో పనిచేస్తున్న 13 మంది ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజీపీ ఏవీ రంగనాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపద్యంలో జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు సీఐలను బదిలీ చేయడం జరిగింది. ఇల్లెందు ఎస్హెచ్వోగా పనిచేస్తున్న టి.కరుణాకర్ను బదిలీచేస్తూ మల్టీజోన్1 ఐపీజీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అదే విధంగా పాల్వంచ సీఐగా విధులు నిర్వహిస్తున్న వి.వినయ్కుమార్ను కూడా మల్టీ జోన్1 ఐజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. అయితే పాల్వంచ సీఐ స్థానంలో ఖమ్మం సీఎస్బీ 3గా పనిచేస్తున్న సతీష్ను నియమించారు.

# జిల్లాలో నేడు, రేపు డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

**తుమ్మల,పొంగులేటితో కలిసి సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష**

**నేడు పాఠశాలల పున:ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫామ్స్ పంపిణీ**

**మధిర నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

**రేపు సీతారామప్రాజెక్టు పనుల పరిశీలన**



ఖమ్మం,జూన్ 11, ప్రభాతవార్త:

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించ నున్నారు. ఈ నెల 12,13న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సాగునీటి ప్రాజెక్టుల పనుల పరిశీలన, అధికారులతో సమీక్షతో పాటు అభి వృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పాలనపై ప్రత్యేక దృష్టి సారించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై పోకస్ పెట్టారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన సీతరామప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మంజిల్లా రైతులకు సాగునీరు ఇవ్వాలన్న సంకల్పంతో ఇప్పటికే సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి పలుమార్లు రాష్ట్ర సచివాలయంలో సమీక్షలు నిర్వహించారు. కాగా వాస్తవ పరిస్థి తులను తెలుసుకోవడానికి ప్రాజెక్టును ఈనెల 13న మంత్రులతో కలిసి సందర్శిస్తారు. అధికా రులు కాగితాల్లో చూపించిన పురోగతి, వాస్తవ స్థితిని పరిశీలించిన అనంతరం అక్కడే అధికా రులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన ప్రాజెక్టు పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి దశదిశ నిర్దేశం చేయనున్నారు. పట్టువదలని విక్రమార్కుడిగా ఇందిరా,రాజీవ్ సాగర్( సీతరామ) ప్రాజెక్టులను పూర్తి చేయడానికి భట్టి చాలా పట్టుదలతో ముందుకు సాగుతున్న నేప ధ్యంలో అధికారులు సైతం ఇందుకు తగ్గట్లుగా మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేశారు.

**-పర్యటన సాగుతుందీలా -**

రెండు రోజుల పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రుల తుమ్మలనాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఇలా పర్యటించనున్నారు. ప్రభుత్వ పాఠశాల పున: ప్రారంభం సందర్బంగా బుధవారం ఉదయం 10గంటలకు ఖమ్మం ఎన్‌ఎస్‌పి క్యాంపు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగులను పంపిణీ చేయనున్నారు. ఆ తరువాత ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, విద్య, సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులతో శాఖల వారీగా సమీక్ష చేస్తారు. మధ్యాహ్నం 3.30గంటలకు మధిర నియోజకవర్గం చింతకాని మండలం వందనం-పుట్టకోట, పాతర్లపాడు- గోవిందపురం గ్రామాల మద్యన పంచాయితీరాజ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ నెల 13న ఖమ్మం నుంచి ఉదయం 8.30గంటలకు సీతరామప్రాజెక్టు సందర్శనకు బయలుదేరుతారు. ఉదయం 10గంటలకు దుమ్ముగూడెంకు చేరుకొని సీతారామ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తారు. సీతారామప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ రెగ్యులేటర్, అశ్వారావుపేట మండలం బిజి కొత్తూరులోని పంప్‌హౌజ్, కెనాల్, ముల్కలపల్లి మండలం పంప్‌హౌజ్-2, కమలాపురం మండలం పూసుగూడెంలోని పంప్‌హౌజ్-3 కెనాల్స్ పనులను పరిశీలిస్తారు. అలాగే కమలాపురం వయా పాల్వంచ,కొత్తగూడెం, జూలురుపాడు మీదుగా ఏన్కూర్ లింక్ కెనాల్ పనులను తనిఖీ చేయనున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన

**కలెక్టర్ విపి గౌతమ్**

ఖమ్మం, జూన్ 11, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన విద్యాబోధనతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్థానిక రమణగుట్టలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు పిల్లలచే ర్యాలీగా విద్యా ప్రాముఖ్యత, ప్రతి ఒక్కరు చదువుకోవాలనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. జిల్లా కలెక్టర్ ఇంటింటికి తిరుగుతూ ఇంట్లో చదువుకొనే పిల్లలు ఉన్నది ఏ పాఠశాలలో చదువుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని వారి పిల్లలను తప్పనిసరిగా చదివించాలని తెలిపారు. ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలల్లో నమోదయ్యే దిశగా బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం జూన్ 6 నుంచి జూన్ 19వరకు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన వసతులు, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మెరుగైన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాల్లో ప్రైవేటు కంటే మెరుగైన నాణ్యత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెబుతారని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యొక్క సంపూర్ణ





అభివృద్ధిపై దృష్టిపెట్టడం జరుగుతుందని బట్టిపట్టే విధానం కాకుండా పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థమయ్యే దిశగా వారికి వివరిస్తూ కొత్త బోధనా పద్దతులను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని దీని ఫలితంగా ఇటీవలే వచ్చిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తీర్ణత పెరిగిందని ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలను సాధిస్తున్నామని ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య, విద్యార్థులకు అందుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో రెగ్యులర్ ప్రతి నెల పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని విద్యార్థుల పురోగతే లక్ష్యంగా ఎప్పటికప్పుడు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు విఫలమైన చంద్రయాన్ ప్రయోగాన్ని భారత్ శాస్త్రవేత్తలు విజయవంతం చేశారని అటువంటి శాస్త్రవేత్తలు సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉచితంగా అందించడంతో పాటు వారికి అవసరమైన యూనిఫామ్,పాఠ్య నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ స్థానిక ఎన్‌ఎస్పీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేశారు. పాఠశాలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు వచ్చినది అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కొత్తగా ఎంత మంది నమోదు అయింది అడిగి తెలుసుకున్నారు. బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డ్రాప్ అవుట్ ఆయిన పిల్లలను గుర్తించి తిరిగి చదువుకునేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాదికారి సోమశేఖరశర్మ, ఖమ్మం అర్బన్ మండల విద్యాదికారి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు శంకర్రావు, పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభం

కార్పొరేషన్, జూన్ 11, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఖాజీపుర ఖమ్మం ఆధ్వర్యలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. అయిదేళ్ల వయసున్న పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలకు పంపించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. మన ఊరు మన బడి పనులతోపాటు పాఠశాలలో తాగునీరు,మరుగుదొడ్లు, ఫ్యాన్లు, సౌకర్యాలను మేయర్ అడిగి తెలుసుకున్నారు. 26వ డివిజన్‌లో ఉపాధ్యాయులు ఇంటికి వెళ్లి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతిన నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం రుచికరమైన, నోట్‌బుక్స్, 2జతల యూనిఫామ్, అనుభవం కల్గిన నిష్టాతులైన ఉపాధ్యాయులచే విద్యాబోదన నిర్వహించబడునని కరపత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.నారాయణ, ప్రభుత్వ ప్రాథమిక ప్రదానోపాధ్యాయులు ఎమ్.రవి, ఏఏపిసి చైర్‌పర్సన్ ఫాతిమా, ఉపాధ్యాయు బృందం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కల్పించే దిశగా రైతునేస్తం

**పత్తిసాగులో అధిక సాంద్రత పాటించాలి**

**విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి**

**భూసార పరీక్షలు తప్పనిసరి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో శాస్త్రవేత్తలు**

రఘునాథపాలెం, జూన్ 11, ప్రభాతవార్త:



ప్రస్తుత వ్యవసాయ ఖరీఫ్ సీజన్ దృష్టిలో పెట్టుకొని విత్తనాలు ఎంపికలు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు శాస్త్రవేత్తలు సూచించారు. మంగళవారం రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం రైతు వేదిక ఆవరణలో వర్షాకాలం 2024 రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ అవగాహన సమావేశం రైతులతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తిసాగులో అధిక సాంద్రత పాటించాల్సిన ఆవశ్యకతను వివరించారు. సాగు మెలకువలు నూతన వంగడాల అధిక దిగుబడులు సాగించే పద్దతులు తక్కువ పెట్టుబడి ఎక్కువ పంటల దిశగా సన్నచిన్న కారు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూసార వివరాలు సాగు పద్దతులు ఎరువులు యాజమాన్యం నూతన వంగడాల అంశాలపై వ్యవసాయశాస్త్రవేత్తలు ఆదర్శ రైతులకు కూడా అవగాహన కల్పించారు. అతను చూసి సీజన్ బట్టి భూమిలో పదును ఉంటేనే విత్తనాలు నాటుకోవాలని తొందరడి ఎవరు కూడా నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఆజ్మీర శ్రీనివాసరావు, సరిత,డిహెచ్ఎస్ రమణ రైతు సమన్వయ సమితి మాజీ కో ఆర్డినేటర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపిటిసి ఎరగొర్లహనుమంతరావు, రఘునాధపాలెం ఖమ్మం అర్బన్ కామేపల్లి మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, ఇంటూరి భాస్కరరావు, బలుసు కిషోర్‌కుమార్, భూక్య తారా దేవి, ఖమ్మం డివిజన్ పరిధిలోని వివిధ మండలాల ఆదర్శ రైతులు పాల్గొన్నారు.




## ఈపీ టెక్నీషియన్లను ట్రాన్స్‌ఫర్‌చేయాలి

**- మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి సెక్రెటరీ వి.వెంకటరత్నం**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 11 :*



ఈపీ టెక్నీషియన్లకు ఆన్‌లైన్ కౌన్సిలింగ్ నిర్వహించి ట్రాన్స్‌ఫర్ చేయాలని మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి సెక్రెటరీ వి.వెంకటరత్నం అన్నారు. ఆయన మంగళవారం స్థానిక శ్రామిక భవన్ సీఐటీయూ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. ఈపీ టెక్నీషియన్లు ట్రెనింగ్ పూర్తిచేసుకొని పోస్టింగ్‌ల కోసం ఎదురుచూస్తున్నారని, వారిని ఆన్‌లైన్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి ట్రాన్స్‌ఫర్ చేయాలన్నారు. సీనియర్ టెక్నీషియన్లకు కూడా అవకాశం కల్పిస్తే వారు కోరుకున్న ఏరియాకు పారదర్శకంగా బదిలీ జరుగుతుందన్నారు. ఎలక్షన్‌కోడ్ వలన ఇన్నిరోజులు ఇబ్బందిపడ్డారని, ఇప్పటికైనా యాజమాన్యం వారికి న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో టీవీఎంవీ ప్రసాద్, లక్ష్మణరావు, రామ్మూర్తి, ఈశ్వరరావు, ప్రభాకర్‌రావు, బుచ్చిరెడ్డి, సుమన్, శ్రీకాంత్, భిక్షపతి, బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్‌వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎంకు టీబీజీకేఎస్ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 11 :*



సింగరేణి సంస్థ పురోగతి దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని ఆరోగ్య అవగాహన బోర్డులను ఏర్పాటుచేయాలని కోరుతూ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు మంగళవారం ఏరియా ఇన్‌చార్జి జీఎం వీరభద్రరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిగెల నాగేశ్వరరావు, వినయ్‌కుమార్, పవన్‌కుమార్, రేవన్, రమేష్, శ్రీనివాస్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 11 :*



పినపాక నియోజక వర్గంలోని ఆదివాసీ గిరిజన గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్‌పాష, ఏరియా అధ్యక్షులు ఎ.మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వారసత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంపుపట్ల హర్షం

**- మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 11 :*




సింగరేణి సంస్థలో వారసత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంపు సర్క్యూలర్ విడుదలపట్ల మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మంగళవారం పీవీకాలనీ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం వారసత్వ ఉద్యోగుల వయోపరిమితిని 35 నుంచి 40ఏళ్ల వరకు పెంచడం చారిత్రాత్మక నిర్ణయమని, ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, సింగరేణి సీఅండ్ఎండీ బలరాం, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బ్రాంచి నాయకులు ఎస్.గట్టయ్యయాదవ్, నూరపాక రాములు, షేక్ మస్తాన్, మిద్దెపాక శ్రీనివాస్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరికి మంత్రి పదవులపట్ల హర్షం

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 11 :*

కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్‌లకు మంత్రి పదవులు ఇవ్వడంపట్ల బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డికి బొగ్గుగనుల శాఖ, బండి సంజయ్‌కుమార్‌కు కేంద్రహోంశాఖ సహాయ మంత్రులుగా బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రానికి రెండు కీలకమైన పదవులు ఇచ్చిన ప్రధాని నరేంద్రమోడీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## దగ్గరుండి మరి బహుళ అంతస్తులు కట్టిస్తున్న పంచాయతీ కార్యదర్శులు: ఏఎస్‌పి,ఏవిఎస్‌పి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దగ్గరుండి మరి బహుళ అంతస్తులు కట్టిస్తున్నారని ఏఎస్‌పి,ఏవిఎస్‌పి భద్రాచల డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లు దొర ఆరోపించారు. మంగళవారం చిన్న నల్లబెల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు అయిన అత్యవసర సమావేశంలో సోంది మల్లుదొర మాట్లాడుతూ.. ఆదివాసీ చట్టాలను కాల రాస్తుంది పంచాయతీ రాజ శాఖ అని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతమైనటువంఠ ఈ యొక్క మండలంలో లక్ష్మీనగరం, ములకపాడు జాతీయ రహదారి గుండా ఉన్నటువంటి వివిధ పంచాయతీ కార్యదర్శులు నిమ్మకు నీరెత్తినట్టుగా చూసిచూడనట్టుగా వ్యవహరించడం జరుగుతున్నది, ఇట్టువంటి చట్టవిరుద్ధంగా వెలుస్తున్నటువంటి కొందరు గిరిజనేతర్ల అక్రమ భవనాలను అరికట్టడంలో ముఖ్యంగా రెవెన్యూ శాఖ తర్వాత పంచాయతీ రాజ్ శాఖలో ఈ పరిస్థితి కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పలుమార్లు పంచాయతీ కార్యదర్శులకు తెలియజేసిన పట్టింపు లేనట్టుగా వ్యవహరించడం జరుగుతుందని వాపోయారు. ముఖ్యంగా ములకపాడు పరిధిలో లక్ష్మీనాగారం గ్రామ పంచాయతీ పరిధిలో ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా రోజురోజుకు హద్దు అదుపు లేకుండా వెలుస్తున్నట్టి కొందరి గిరిజనేతరుల బహుళంతస్తులు అట్టి పంచాయతీ కార్యదర్శుల ప్రోత్సాహంతోనే అని వ్యాఖ్యానించారు. ఆ యొక్క భారి భవనములు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా మేడ మీద మేడ కడుతున్న వారికి ఏ విధంగా అనుమతులు ఇచ్చి ఉన్నారని, వారికి ఇచ్చిన అనుమతులు ఏంటి అని సమాచారం చట్ట ప్రకారం అడిగితే ఆ యొక్క సమాచారం ఇవ్వడంలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తూ ఆ యొక్క అక్ర కన్స్ట్రక్షన్ నులు ఆపూదల చేయడంలో శ్రద్ధ చేయడం లేదని మండిపడ్డారు. ఆ యొక్క బహుళంతస్తులు కడుతున్న వారికి వంతపలుకుంటూ కడుతున్న వారికి ఆధారాలు ఉన్నాయాని చెప్పుకుంటూ వచ్చే పరిస్థితి పంచాయతీ అధికారులతో కనపడుతుంది. ఇలాంటి వాటిపై రెవెన్యూ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని టీఆర్ కేసులు నమోదు చేయాలని, లేకపోతే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. పాల్గొన్న నాయకులు పాయం రాములు వీరయ్య, వెంకటేశ్వర్‌రావు, కల్లూరు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహంలో చేరేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

*పినపాక, జూన్ 11, ప్రభాతవార్త*

2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి మండల కేంద్రంలో గల షెడ్యూల్ కులం అభివృద్ధి శాఖ వసతి గృహంలో చేరేందుకు అర్హులైన పట్టణ, గ్రామీణ నిరుపేద విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు వసతి గృహం వార్డెన్ సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు విడతలుగా విద్యార్థుల నుంచి అడ్మిషన్లు స్వీకరించనున్నట్టు తెలిపారు. వసతి గృహం నుంచి కనీసం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న విద్యార్థులు వసతి గృహంలో దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, ఎస్సీ బాలురు మూడో తరగతి నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇందుకు గాను మొదటి విడత అడ్మిషన్ జూన్ 12 నుంచి 30 వరకు అదేవిధంగా రెండో విడత జులై 5 నుంచి 25 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు వసతి గృహంలో పైన పేర్కొన్న తేదీల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు అడ్మిషన్‌కి వచ్చేటపుడు తమవెంట 4 ఫోటోలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, విద్యార్థి ఆధార్‌కార్డుతో వసతి గృహంలో సంప్రదించాలని తెలిపారు. పూర్తి సమాచారం కోసం 9676282275, 8897889066 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## మిషన్ భగీరథ ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే

*అశ్వాపురం,జూన్11,ప్రభాతవార్త.*



మండలంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్లు ఉన్నది లేనిది తెలుసుకోవడానికి అధికారులు ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నారు.అధికారులు ప్రతి ఇంటికివెళ్ళి నల్లా కనెక్షన్లు వున్న వారి వివరాలు సేకరించి ఆధార్‌కార్డుకు మొబైల్ నెంబర్ అనుసంధానం చేస్తున్నారు.సర్వేలో ఎంపీఓ బి శ్రీనివాస్ అశ్వాపురం పంచాయతీ కార్యదర్శి సగ్గుర్తి కృష్ణచైతన్య పాల్గొన్నారు.నల్లా కనెక్షన్లు లేనివారు పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## 13న సీతమ్మసాగర్ బ్యారేజ్‌ను సందర్శించనున్న డిప్యూటీ సీఎం

*అశ్వాపురం,జూన్11,ప్రభాతవార్త.*

ఈ నెల 13న సీతమ్మసాగర్ బ్యారేజ్ సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్ మరియు కాలువలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క,రెవెన్యూ గృహ నిర్మాణ పౌరసమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించనున్నారు.గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టుల పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో మంత్రుల సందర్శన ప్రాముఖ్యత సంతరించుకుంది.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



*అశ్వాపురం,జూన్11,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని వెంకటాపురం జీసిసి రేషన్ డీలర్ కొంద్రు శ్రీను(38)అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతిచెందాడు.డీలర్ మరణవార్త తెలుసుకున్న రేషన్ డీలర్ల భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొడాలి వెంకటేశ్వరరావు మండల డీలర్ల బంద్ల వెంకటేశ్వర్లు పాయం భద్రయ్య మృతుడికి నివాళులు అర్పించి మృతుని కుటుంబసభ్యులకు 3వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.

## వెంటనే సర్వీస్‌రోడ్డును పునరుద్దరించాలి



*కొత్తగూడెం టౌన్, జూన్ 11 - ప్రభాతవార్త:*
రామవరం గోధుమవాగు బ్రిడ్జి పక్కన వెంటనే సర్వీస్ రోడ్డును పునరుద్దరించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.



బ్రిడిపైన డివైడర్‌ను యుద్ద ప్రాతదిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఆర్అండ్‌బీ ఈఈ, డీఈ, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ కంచర్ల జమలయ్య, ఎంపీటీసీ గోవిందు ఉన్నారు.

## మంత్రి పొంగులేటిని సన్మానించిన మండె



*కొత్తగూడెం టౌన్, జూన్ 11 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు ఘనంగా సన్మానించారు. స్థానిక విద్యానగర్‌కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శాలువ కప్పి సత్కరించారు. ఎంపీ ఎన్నికల్లో రఘురాంరెడ్డిని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో విజయం సాధించేందుకు ఆయన ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పీసీసీ సభ్యుడు నాగసీతారాములు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా రాంబాబు, ఆళ్ల మురళి, కాంగ్రెస్ నాయకులు, శ్రీనన్న అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెడ్పీ సీఈవోగా ఇంచార్జి బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్



*కొత్తగూడెం టౌన్, జూన్ 11 - ప్రభాతవార్త:*
జెడ్పీ ఇంచార్జి సీఈవోగా కే చంద్రశేఖర్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు జెడ్పీ సీఈవోగా బాధ్యతలు నిర్వహించిన ప్రసూనరాణి బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో డిప్యూటీ సీఈవోగా ఉన్న కే.చంద్రశేఖర్‌కు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావును ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి పుష్పగుచ్చాన్ని అందించారు.

## చేతన ఫౌండేషన్ ఆట అవార్డు అందుకోవడం జిల్లాకే గర్వకారణం

*- ఫౌండేషన్ సేవకుడు గుండపనేని సతీష్*



*కొత్తగూడెం అర్బన్, జూన్ 11 - ప్రభాతవార్త:*
భారత్, అమెరికా సహా ఏడు దేశాల్లో వివిధ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న గ్లోబల్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మక అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆట) అవార్డును ఫౌండేషన్ వ్యవస్థాపకులు బయ్యారం మండలానికి చెందిన వెనిగల రవి అందుకోవడం ఉమ్మడి జిల్లాకే గర్వకారణమని గుండపనేని సతీష్ అన్నారు. అమెరికాలో స్థిరపడిన, పుట్టిన భూమికి, సొంత ప్రాంతానికి ఏదో ఒకటి చేయాలనే తపనతో 2016తో వెనిగల రవి, తన సతీమణి రేణుకతో పాటు పలు ఎన్ఆర్ఐల సహకారంతో చేతన గ్లోబ్ ఫౌండేషన్ స్థాపించి వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. భారత్, అమెరికాతో సహా ఏడు దేశాల్లో తమ సేవలను విస్తరింపజేసి పేదలను అనేక విధాలుగా ఆదుకుంటున్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో కరోనా సమయంలో వారి సేవలు చాలా విలువైనవని అన్నారు.

## పీవీకే5లో ఏఐటీయూసీ సమావేశం



*రుద్రంపూర్, జూన్ 11 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 ఇంక్లైన్ గని ఆవరణలో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ హుమాయున్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌కు ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని మాట్లాడారు. డిపెండెంట్ ఉద్యోగాల వయో పరిమితి 35 సంవత్సరాలు ఉండే దానిని 40 సంవత్సరాలు పెంచుతూ సోమవారం సీఎండీ సమక్షంలో అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్‌లు చరనచలు జరిపారని, ఆ తర్వాత సర్క్యులర్ విడుదల చేశారని అన్నారు. అదే విధంగా రిటైర్డ్ అయిన తర్వాత మెడికల్ కార్డు విషయంపైన కూడా చర్చించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జి.వీరస్వామి, గట్టయ్య, రాజేశ్వరరావు, శేషగిరిరావు, నాగేశ్వరరావు, మురాద్, పవన్, సందబోయిన శ్రీనివాస్, కుర్ర రమేష్, రాంచందర్, భూక్యా రమేష్, రమణ, సోమేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎంను కలిసిన నూతన పిట్ కమిటీ



*రుద్రంపూర్, జూన్ 11 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం ఏరియాలోని జీఎం ఆఫీస్‌లో ఏరియా జీఎం శాలెంరాజును ఐఎన్టీయూసీ జీఎం ఆఫీస్ పిట్ కమిటీ కలిసింది. పిట్ కార్యదర్శి సంఘరావు ఆధ్వర్యంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ సమక్షంలో సమస్యలు వివరించారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు, ఎండీ సత్తార్‌పాషా, అశోక్, ఆలం, సత్యనారాయణ, గుత్తుల రవి, వినయ్, అరవింద్, కిషోర్, రమణ, లక్ష్మీనారాయణ, రాంచందర్, ఎండీ అబ్దుల్ రెహమాన్, శారద, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## అకారణంగా తొలగించిన ఏఈవోలను వెంటనే తీసుకోవాలి



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 11 - ప్రభాతవార్త:*
మహబూబాబాద్ జిల్లాలో అకారణంగా ఏఈవోలను సస్పెండ్ చేయడం రాష్ట్ర వ్యాప్తంగా ఏఈవోలను కలవరానికి గురి చేసిందని, ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి అసలైన బాధ్యులను గుర్తించి తీవ్ర చర్యలు తీసుకోవాలని ఏఈవోలు కోరారు. మంగళవారం కొత్తగూడెం ఏడీను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ నెల 7వ తేదీన విడుదల అయిన డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఉత్తర్వుల ప్రకారం జిలుగు విత్తనాల పంపిణీకి సంబంధించి మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని ముగ్గురు ఏఈవోలను చేయని తప్పుకు సస్పెండ్ చేయడం సరికాదని, మండల వ్యవసాయ అధికారి మంజూరు చేయాల్సిన జిలుగు పర్మిట్లను సక్రమంగా మంజూరు చేయక ఏవో లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌లను వితనతన వ్యాపారులకు ఇవ్వడం వల్ల జరిగిన అక్రమాలకు ఏఈవోలను బాధ్యులను చేసి సస్పెండ్ చేయడం సరికాదని అన్నారు. పూర్తి విచారణ జరిపించి ఏఈవోలకు న్యాయం చేయాలని, తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు కోరారు.

## వంతెనకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు నిర్మించాలి: ఎమ్మెల్యే



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 11 - ప్రభాతవార్త:*
మొర్రేడు రెండవ వంతెన నిరఆ్మణంతో స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి శ్రీనగర్‌కాలనీ మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ తీసుకెళ్లారు. దీంతో ఆయన వంతెనకు ఇరుపక్కల సర్వీస్ రోడ్ నిర్మించాలని, డ్రైనేజీ నిర్మించాలని, రోడ్డు మధ్యలో ఉన్న కరెంట్ పోల్స్‌ను తొలగించాలని ఈ పనులన్నీ



రేపటి నుంచి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. సర్వీస్ రోడ్డు ఏడు మీటర్లకు తగ్గకుండఆ ఉండాలని, ఈ పనులు పూర్తి అయిన తర్వాతనే రెండవ వంతెన మీద వాహనాలు వెళ్లే విధంగా ఉండాలని అప్పటి వరకు రెండవ వంతెన మీద వాహనాలు వెళ్లకుండా నిలిపివేయాలని అన్నారు. ఆయన వెంట జాతీయ రహదారుల అధికారులు యుగంధర్, శైలజ, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, స్థానికులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ నాయకుల సంబురాలు



రుద్రంపూర్, జూన్ 11 - ప్రభాతవార్త:
సింగరేణి సంస్థలో వయోపరిమితి 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల వరకు పెంచడంతో కొత్తగూడెం పోస్టాఫీస్ ఏరియాలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. కారుణ్య నియామకాల్లో కార్మికులు వయోపరిమితి పెంచాలని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కార్మికుల పిల్లలకు వయోపరిమితి పెంచడం వల్ల చాలా మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చనే ఉద్దేశంతో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ వయోపరిమితి పెంపు సమస్యను ఎన్నోసార్లు యాజమాన్యంతో మాట్లాడటం జరిగిందని, కొత్తగాఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంతో ఎన్నో దఫాలుగా చర్చలు జరిపి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల వయో పరిమితిని 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలు పెంచడంలో వారు ఎంతో కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజు,ఎండీ రజాక్, పీతాంబరం, ఆల్బర్ట్, అభిషేక్, మహేష్, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, మోహన్‌రెడ్డి, శనిగరపు కుమార్, నటరాజ్, శంకర్‌బాబు, సంగారావు, కోటేశ్వరరావు, కొమరయ్య, నాగిరెడినడ, జెల్లి కిరణ్, సంపత్‌రెడ్డి, పాషా, మిత్రులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



పాల్వంచ, జూన్ 11 - ప్రభాతవార్త:
పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు పాల్వంచ పట్టణంలోని ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశాన్ని పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. పండుగలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. మత విద్వేశాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వినయ్‌కుమార్, ఎస్సైలు రాము, రాఘవ పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

### -ఎక్స్‌రే ఫిలిమ్స్ సరఫరా..

మల్హర్‌రావు, జూన్ 11, ప్రభాతవార్త
మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "నిరుపయోగంగా ఎక్స్రే మిషన్" అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి జిల్లా అధికారులు స్పందించి వెంటనే ఎక్స్‌రే మిషన్‌కు అవసరమైన ఫిలిమ్స్ సరఫరా చేయడం జరిగింది. దీంతో మంగళవారం ఆరోగ్య కేంద్రంలో ఎక్స్‌రే సేవలు అందుబాటులోకి వచ్చాయని ఇట్టి సేవలను ప్రజలు వినియోగించుకోగలరని మండల వైద్యాధికారి డాక్టర్ రాజు మరియు టెక్నీషియన్ ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యలు తీర్చిన వార్త కు మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కళారత్న అవార్డును అందుకున్న రాజు

కాటారం, జూన్ 11, ప్రభాతవార్త
బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కళారత్న అవార్డును మిడిదొడ్ల రాజు అందుకున్నారు. పూణే పట్టణంలో జరిగిన బహుజన సాహితీ నేషనల్ అవార్డ్స్ ప్రధానోత్సవంలో సోమవారం ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్ల రాజుకి జాతీయ కళా రత్న అవార్డు అందుకున్నట్లు తెలిపారు. రాజు తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో, సకల జనుల సమ్మెలో ధూమ్ దాముల్లో తనదైన శైలిలో తెలంగాణ ఏర్పాటు కోసం ఆట పాట మాటలతో ఉద్యమానికి తోడ్పడినట్లు తెలిపారు.

## మెడికల్ కళాశాల అవుట్‌సోర్సింగ్ నియామకాలపై విచారణ



కొత్తగూడెం కలెక్టరేట్, జూన్11 - ప్రభాతవార్త:
ప్రభుత్వ మెడికల్ కళాశాలకు మంజూరు చేసిన 73 అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామకాలపై వచ్చిన ఫిర్యాదులపై జిల్లా ఉపాధి కల్పనాధికారి విజేత విచారణను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం వైద్యకళాశాలలో ఉపాధి అధికారి నిర్వహించిన విచారణలో మంజూరైన పోస్టులు, దరఖాస్తుదారులు, అర్హతను సాధించినవారు, ఉద్యోగాలను పొంది అక్కడే విధులను నిర్వహిస్తున్నవారి వివరాలను కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణరావు నుంచి నమోదు చేసుకున్నట్లు తెలిపారు. విచారణను త్వరితగతిన పూర్తి చేసి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.

## మంత్రి పొంగులేటిని సన్మానించిన టీయూఎఫ్



పాల్వంచ, జూన్ 11 - ప్రభాతవార్త:
ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీయూఎఫ్ జిల్లా కన్వీనర్ మంజూర్ ఆలీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, టీయూఎఫ్ రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు న్యాయం చేయాలని గతంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన దీక్షకు నాడు మద్దతు తెలిపి ఉద్యమకారులకు సంక్షేమాన్ని కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఉద్యమకారుల అంశాన్ని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చేందుకు కృషి చేసి ఉద్యమకారుల కళ్లల్లో ఆనందాన్ని నింపిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మేనిఫెస్టోలో చేర్చిన ఉద్యమకారుల అంశాన్ని తక్షణమే అమలుపర్చాలని, అమలుపర్చేలా కృషి చేయాలని తద్వారా ఉద్యమకారులకు అండగా నిలవాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా ఉద్యమకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద సత్యనారాయణ, పప్పు సుబ్బారావు, ఇజ్జగాని రవిగౌడ్, బొల్లం భాస్కర్, తాళ్లూరి సత్యనారాయణ, బుడగం నాగేశ్వరరావు, చంద్ర నరసింహారావు, వట్టికొండ రవి, కల్యాణ్ కుమార్, సురేష్ నాయక్, దొడ్డ మోహన్‌రావు, కేసుపాక ముత్తయ్య, జయసింహారెడ్డి, కట్టా ఐలయ్య, వల్లారపు నాగేశ్వరరావు, పూనెం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

### -భారీ నష్టంతో రైతు కన్నీటి పర్యంతం

మల్హర్‌రావు, జూన్ 11, ప్రభాతవార్త
మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయితీ పరిధిలో గల కిషన్‌రావు పల్లి గ్రామానికి చెందిన బియ్యని రాములు అనే రైతు ఎద్దు మంగళవారం ఉదయం వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫారం కు తగిలి చనిపోవడం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. చనిపోయిన ఎద్దు విలువ 80000 రూపాయలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకొని తనకు న్యాయం చేయాలని రైతు రాములు వేడుకున్నాడు.






### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## కలెక్టరేట్ ఎదుట వంట కార్మికుల ధర్నా




పాల్వంచ టౌన్, జూన్ 11 - ప్రభాతవార్త:
జిల్లా కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వంట కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. రానున్న రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్రంలో పాఠశాలల్లో పనిచేస్తున్న వంట కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కనీసం 10 వేలు వేతనం ఇస్తామని హామీ అమలు చేయాలని కోరారు. నిత్యావసర సరుకులు, కోడిగుడ్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మీ, ప్రభావతి, ముత్యాలు, రమణ, అరుణ, పద్మ పాల్గొన్నారు.

## పాల్వంచ రెవెన్యూ భూ వివాదాలను పరిష్కరించాలి



పాల్వంచ టౌన్, జూన్ 11 - ప్రభాతవార్త:
పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలోని రెవెన్యూ భూ వివాదాల వల్ల పాల్వంచ వాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వాటిని తక్షణమే పరిష్కరించాలని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు మంత్రి పొంగులేటిని కోరారు. మంగళవారం పాల్వంచలోని కలెక్టరేట్‌లో జరిగిన అధికారుల సమీక్షా సమావేశం అనంతరం ఆయన మంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. పాల్వంచలోని 444, 817, 999, 727 సర్వే నంబర్లలో రిజిస్ట్రేషన్ లేక 2016 నుంచి క్రయ విక్రయాలు నిలిచిపోయాయని, దీనివల్ల అనేక లావాదేవీలు నిలిచిపోయి పాల్వంచ వాసులు బెంబేలెత్తుతున్నారని అన్నారు. దీనిపై మంత్రి వెంటనే స్పందించారు. ఎమ్మెల్యే, కలెక్టర్‌తో చర్చించారు. త్వరలోనే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పాల్వంచ వాసులకు ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, నూకల రంగారావు, బాలినేని నాగేశ్వరరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పాబోలు నాగేశ్వరరావు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్‌లు పాల్గొన్నారు.

## పాల్వంచ నూతన సీఐగా సతీష్

పాల్వంచ క్రైం, జూన్ 11 - ప్రభాతవార్త:



మల్టీ జోన్ వన్ పరిధిలో పనిచేస్తున్న 13 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజీపీ ఏవీ రంగనాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో పాల్వంచ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వినయ్‌కుమార్‌ను బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఖమ్మం సీసీఎస్‌బీ3లో పనిచేస్తున్న కే.సతీష్‌ను పాల్వంచ సీఐగా నియమించారు.

# కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి: రాంబాబు




**వైరా, జూన్11,(ప్రభాతవార్త):** సిపిఐ(ఎం) వైరా పట్టణ పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణా తరగతులు స్థానిక మధు విద్యాలయంలో జరుగుతున్నాయి. మంగళవారం జరిగిన రాజకీయ క్లాసులకు పట్టణ కార్యదర్శి వరనగ సభ్యులు చింతనిప్పు చలపతిరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఉదయం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు వర్తమాన రాజకీయాలు బోధించారు. నేడు అధికారం దక్కించుకునే విధంగా దేశ రాజకీయాలు ఉన్నాయని, అధికారం కోసం ప్రజా సమస్యలు గాలికి వదిలేశారని, ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. భారత వ్యవసాయం రంగం సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందని, వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పెరుగుతున్న వేడి వలన వ్యవసాయ పంటల దిగుబడులు తగ్గిపోతున్నాయని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు వెంటనే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. మధ్యాహ్నం మతం మతోన్మాదం క్లాసు వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బోడపట్ల రవీందర్ బోధించారు. బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచుతుందని, లౌకిక రాజ్యాంగం స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అన్నారు. ఈ క్లాసుల్లో పార్టీ వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మల్లెంపాటి రామారావు, బొంతు సమత, హరి వెంకటయ్య, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహన్‌రావు, గుమ్మా నర్సింహారావు, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

## 25,26న జరుగు రాజకీయ శిక్షణ తరగతులు



**కొణిజర్ల, జూన్11,(ప్రభాతవార్త):** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం కొణిజర్ల మండల కమిటీ సమావేశం స్థానిక సిపిఎం కార్యాలయంలో దారగాని రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన అనేక హామీలు ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం ప్రకటించిన అనేక హామీలు పొందాలంటే రేషన్‌కార్డుతో ముడిపి ఉందని, వెంటనే ప్రభుత్వం రేషన్‌కార్డులు అర్హులైన వాళ్ళందరికి అందించి ఇచ్చిన హామీలను అమలు చేసి అభివృద్ధిపరచాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం అమలుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. రైతులకు వ్యవసాయ రుణాలు బ్యాంకులు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ గ్రామపంచాయతీ కారినమకులు తదితర కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ మాట్లాడుతూ పార్టీ సభ్యులందరికి రాజకీయ విద్య కల్పించడానికి ఈ నెల25, 26న చిన్నగోపతిలో జరుగు మండలస్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, మండల నాయకులు మోతుకూరి వెంకటేశ్వరరావు, డాక్టర్ బోయినపల్లి శ్రీనివాసరావు, చింతలపల్లి ప్రసాద్, రోషన్‌బేగ్, లింగాల చిన్న దానయ్య, జొన్నబోయిన అంజయ్య, తాళ్ళపల్లి విజయ, యర్రమళ్ళ మాధవరెడ్డి, తాతా వెంకయ్య, బొమ్మగాని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పాఠశాలలు పున ప్రారంభం



**కారేపలి, జూన్ 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం నేటి నుంచి పున: ప్రారంభం కానున్నాయి. కొత్త విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఐదు రోజుల పాటు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని 86 ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని 86 ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు అందజేశారు కాగా మొత్తం 21500 పుస్తకాలకు గాను 16478 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, మిగతా పాఠ్య పుస్తకాలను అందుబాటులోకి రాగానే పంపిణీ చేస్తామని అన్నారు ఆ సందర్భంగా ఎంఈఓ జయరాజు మాట్లాడుతూ... మండల పరిధిలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన వసతులు, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మెరుగైన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే మెరుగైన నాణ్యత , అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెడుతారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యొక్క సంపూర్ణ అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందని, బట్టిపట్టే విధానం కాకుండా పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థమయ్యే దిశగా వారికి వివరిస్తూ కొత్త బోధనా పద్ధతులను ప్రభుత్వ పాఠశాలల్లో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది విజయ్ కుమార్, మోతిలాల్, రాము పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ వో సి అందజేసిన ఎమ్మెల్యే

**కారేపల్లి, జూన్ 11, ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆదుకోవాలని స్థానిక కాంగ్రెస్ నేత మల్లెల నాగేశ్వరరావు అభ్యర్థన మేరకు ఎల్ఓసిని బాధత కుటుంబ సభ్యులకు వైరా ఎమ్మెల్యే అందజేశారు వివరాల్లోకెళ్తే కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల సతీష్, కుమారుడు చైత్రన్ (7) కాళ్లకు స్వర్శ జ్ఞానం కోల్పోయి, చికిత్స చేయించుకుంటున్నాడు, కాంగ్రెస్ మండల నాయకుడు మల్లెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఎడ్ల సతీష్ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కలిసి, తన కుమారుడు చైత్ర ఆరోగ్య పరిస్థితిని, తమ ఆర్థిక పరిస్థితిని వివరించారు. ఆరోగ్య సంరక్షణ ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి తమకు ఏదైనా ఆర్థిక సాయం చేయమని కోరారు. వారి సమస్య విన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వైద్య ఖర్యుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 65000 రూపాయలు ఎల్ వో సి చెక్కును అందించారు. తనను ు కాంగ్రెస్ ప్రభుత్వానికి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు, అందుకు సహకరించిన కాంగ్రెస్ నాయకుడు మల్లెల నాగేశ్వరావుకు ఈ సందర్భంగా సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




**వైరా, జూన్11,(ప్రభాతవార్త):** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో వైరా బ్రాహ్మణపల్లికి చెందిన గంట హరిత నర్సింగ్ థర్డ్ ఇయర్ కాలేజి ఫీజు కోసం రూ.15వేలను లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుంద్రు వరలక్ష్మి, వుంద్రు శ్యామ్‌బాబు ఆర్థిక సాయంతో అందించారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ ఇప్పటివరకు అనేక మంది పేద విద్యార్థులకు కాలేజి ఫీజులు నిమిత్తం ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, కిషన్‌రాయి, మరికంటి గోపాల్, ఉయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రేస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది



**వైరా, జూన్11,(ప్రభాతవార్త):** వైరాలో నాయిబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కార్పొరేషన్ కోసం జిల్లా మంత్రులతో పాటు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మాట్లాడతానని సంఘ నాయకులకు హామీ ఇచ్చారు. నాయిబ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలు వంద రోజుల్లో అమలు చేసి చూపించారని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీకి రవీందర్ రాజీనామా

**కారేపల్లి, జూన్ 11,, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఆ పార్టీ నాయకులు డొంకెన రవీందర్ తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కారేపల్లి మండలంలో క్రియాశీలకమైన పాత్రను పోషించిన ఆ పార్టీ నాయకులు రవీందర్ వ్యక్తిగత కారణాలతో బిఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# డంపింగ్ యార్డుగా మారిన పాత బస్టాండ్

## - దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు

కల్లూరు, జూన్ 11, (ప్రభాతవార్త)

కల్లూరులోని పాత బస్టాండ్ ఆవరణ డంపింగ్ యార్డుగా మారి దుర్వాసన, కంపు కొడుతూ, దోమల స్వైర విహారంతో సమీప ప్రజలు







ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని రోజులుగా కొందరు వ్యాపారస్తులు కొబ్బరి బోండాలు, తాటి ముంజలు తదితర వ్యర్థాలను పడేయడంలో ఈ స్థలాన్ని అడ్డాగా మార్చుకుని పారేస్తున్నారు. దీంతో సమీపంలోని ఉన్న డబుల్ బెడ్రూంతో పాటు చుట్టు పక్కల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా ఈ ప్రాంతంలో పందులు, ఈగలు స్వైర విహారం చేస్తుండటంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడే ఖమ్మం, సత్తుపల్లి వైపు వెళ్ళాలంటే బస్సు ప్రయాణీకులు రోడ్డు వెంట ఎక్కి దిగి పోవాలంటే ఈ స్థలాన్ని షెల్టర్‌గా వాడుకుంటున్నారు. కనీసం ఐదు నిమిషాలు నిలబడి బస్సు కోసం వేచి చూడాలంటే కంపు కొడుతుంది. ప్రధాన కారణం చిరు వ్యాపారులు, వ్యాపారం చేసేవారు వ్యర్థాలను, చెడిపోయిన కూరగాయలను తీసుకుని వచ్చి ఇదే స్థలంలో పారేస్తున్నారు. దీనిపై ఆర్అండ్‌బి శాఖ వారు ఎలాంటి జాగ్రత్తలు పట్టించుకున్నట్లు ఏమీ కనబడటం లేదు. ఈ విలువైన స్థలాన్ని మేజర్ పంచాయితీ అధికారులు, ఆర్అండ్‌బి శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణీకులు, పరిసర ప్రాంత గృహాలు వారు ఆయా శాఖల వారిని కోరుకుంటున్నారు.

## ట్రాఫిక్‌ను నియంత్రించండి

కల్లూరు, జూన్ 11, (ప్రభాతవార్త)

కల్లూరు ఎన్ఎస్‌పి క్రాస్ రోడ్డుకు ఇరువైపులా భారీ వాహనాలు నిలిపివేయడం వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని ప్రయాణీకులు, పాదాచారులు ఆరోపిస్తున్నారు. లారీ డ్రైవర్లు, ఇతర నాలుగు చక్రాల వాహనదారులు రోడ్డుకి ఇరువైపులా దుకాణాలు ఉండటంతో రోడ్డుకి ఇరువైపులా వాహనాలను అడ్డంగా నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. అంతే కాకుండా గతంలో కూడా ఇదే ప్రదేశంలో ఇలా వాహనాలు నిలిపివేయడం వలన ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగిన సందర్భాలున్నాయని అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వాహనాలు నిలవకుండా, దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేస్తూ తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు



కోరుతున్నారు.

# ఫ్రీడమ్ పార్కు పేరుతో అవినీతి, అక్రమాలు

### తామర చెరువు అభివృద్ధి పేరుతో రూ. 3 కోట్లు కుంభ కోణం -ఎమ్మెల్యే పరిశీలనలో వెలుగు చూసిన నిజాలు

-విజిలెన్స్‌లో ధర్యాప్తు చేయిస్తాం : ఎమ్మెల్యే

సత్తుపల్లి, జూన్ 11, (ప్రభాతవార్త):

సత్తుపల్లి పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో తామర చెరువును ఫ్రీడమ్ పార్కు పేరుతో నాడు దాదాపు రూ. 3 కోట్లు వెచ్చించిన ప్రజా ధనం కాంట్రాక్టర్ పాలైందేతప్ప ఈ పనులు నాసిరకంగా ఉండటంతో ప్రజలకు ఏ విధంగా ఉపయోగ పడలేదని వెలుగుచూసింది. చెరువులు మరియు ప్ర భుత్వ స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయని ఫిర్యాదులు రావడంతో మంగళవారం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌లు రెవెన్యూ, ఐబి, మున్సిపల్ శాఖల అధికారులతో పరిశీలించడం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలోని తామర చెరువును ఆహ్లాదకరమైన వాతావరణంలో సుందరంగా తీర్చి దిద్దితే ప్రజలకు ఉదయం, సాయంత్రం వేళలలో వాకింగ్‌కు మరియు విశ్రాంతి తీసుకోవడానికి ఉపయోగ పడుతుందని నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించారు. ఈ చెరువు అభివృద్ధిలో పాలకులు అనుకునే విధంగా పాలకులు తీర్చి దిద్దలేదని, నిర్మాణ





పనులు నాసిరకంగా చేసి మమా అనిపించి దీనికి మంజూరైన రూ. 3 కోట్లు అభివృద్ధి పేరుతో మింగేసినట్లు ఈ పనుల తీరునుబట్టి తేటతెల్లమవుతుందని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌లు అన్నారు. ఫ్రీడమ్ పార్కు పూర్తి చేయకుండా పరిసర ప్రాంతాల్లో టైల్స్ వేసేప్పుడు సిమెంట్ కూడా వేయకుండా మట్టితో వేయడంవల్ల అవి లేచిపోతున్నాయని పలువురు గ్రామస్తులు వేసిన టైల్స్ తీరును ఎమ్మెల్యేకు, దయనంద్‌లకు మరియు అధికారులకు తీసి చూపించడం జరిగింది. డబ్బుల కోసం కాంట్రాక్టర్ తామర చెరువు కట్ట పనులు, తూముల పనులు, తదితర పనులను నాసిరకంగా చేసి అత్యంత దారుణంగా బిల్లులు చేసుకొని మింగేశాడని ఈ చెరువు పనుల్లో జరిగిన అవినీతి అక్రమాలను విజిలెన్స్ శాఖ అధికారులతో ధర్యాప్తు జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే డా. రాఘమయి, కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్‌లు తెలిపారు. వీరి వెంట తహసీల్దార్ యోగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, నీటి పారుదల శాఖ ఈఈ శ్రీనివాసరెడ్డి, డిఈ వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఏఈ సురేష్, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నర్సింహారావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, పింగళి శామ్యూల్, కమల్‌పాషా, నాగళ్ల ప్రసాద్, నాగళ్ల నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూన్ 11 (ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభా చార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలి

### - విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి

తల్లాడ, జూన్ 11, (ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షలో భారీ అవకతవకలు జరిగాయని, ఆ పరీక్ష నిర్వహించిన ఎన్‌టిఏ ను వెంటనే రద్దు చేసి మళ్ళీ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, సామాజిక వేత్త, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డిఆర్‌కె. రాజు అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వానికి ఎలక్షన్స్, సీట్స్ మీద ఉన్న ప్రేమ దేశ వ్యాప్తంగా కొన్ని లక్షల మంది విద్యార్థులు నిర్వహించే పరీక్ష మీద లేదని అన్నారు. ఒకే సెంటర్లో 720/720 మార్కులు 8 మందికి ఎలా వస్తాయని అన్నారు. 5 చొప్పున నెగెటివ్ మార్కులున్నా కొందరికి 717, 718, 719 మార్కులు ఎలా వస్తాయని అన్నారు. కొందరు విద్యార్థులు ఇంటర్‌లో ఫెయిల్ అయిన వారికి నీట్ పరీక్షలో 705 మార్కులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ పరీక్ష నిర్వహించడంలో ఎన్‌టిఏ పూర్తిగా విఫలమైందని, కొన్ని కోట్ల రూపాయలు చేతులు మారాయని, దీనిలో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఉందని పేర్కొన్నారు. వెంటనే పరీక్షను రద్దుచేసి విద్యార్థుల తల్లిదండ్రుల జీవితాలు కాపాడాలని పేర్కొన్నారు.

## వీల్‌చైర్ బహుకరణ



పెనుబల్లి, జూన్ 11, (ప్రభాతవార్త

మండల కేంద్రమైన పెనుబల్లిలో మామిడితోటలో నివసిస్తున్న గోపి పుట్టుక నుండి పోలియోతో గత 24 సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న సిపిఎం, సిఐటియు, హమాలి వర్కర్స్ యూనియన్ వారు జోసెబోయిన ట్రస్ట్‌ను సంప్రదించి రూ. 7 వేల విలువచేసే వీల్‌చైర్‌ను మంగళవారం గోపికి బహుకరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ అంగవైకల్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, కలకోట అప్పారావు, హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మిద్దె స్వామి, నాగయ్య, రాములు, మల్లెల వెంకటేశ్వరరావు, మోదుగుమూడి ప్రసాద్, హమాలీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నగదు వితరణ

కల్లూరు, జూన్ 11, (ప్రభాతవార్త



పేద వ్యవసాయ రైతు వినుకొండ దానియేలుకు చెందిన వ్యవసాయ ఎద్దు ఇటీవల పిడుగుపాటుకు గురై మృతిచెందింది. మండల పరిధిలోని పెద్దకోరుకొండి అంబేద్కర్ యూత్ సభ్యులు మంగళవారం సేకరించిన రూ. 21 వేల విరాళాన్ని ప్రముఖ వైద్యులు వేము గంగరాజు చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహం సాక్షిగా బాధిత రైతుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేము రామకృష్ణ, వాడపల్లి పుల్లారావు, వేము నాగరాజు, అడిపికట్ల నాగరాజు, రాజేష్, బీరవల్లి వెంకటేశ్వర్లు, ఎర్రం రాజు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కోసం నేతలలో తీవ్ర పోటీ

-మంత్రి పొంగులేటి ఆశీస్సులు పొందే బిసి నేత ఎవ్వరో.. -నామినేటెడ్ పదవుల కోసం కాంగ్రేస్ నేతలలో సందడి

-పొంగులేటి, తుమ్మల, భట్టి వర్గాలు జోరుగా ప్రయత్నాలు

*నేలకొండపల్లి, జూన్ 11 ప్రభాతవార్త:* రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవుల నియామకం ప్రక్రియకుకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలవడంతో కాంగ్రేస్ పార్టీకి చెందిన ఆశావహులలో తీవ్ర సందడి నెలకొంది. నేలకొండపల్లి మండలంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్, చెరకు అభివృద్ధి మండలి చైర్మన్, వివిద దేవాలయాల పాలక మండలి చైర్మన్‌ల నామినేడెట్ పదవులతో పాటు, భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం ట్రస్టు బోర్డు నామినేటెడ్ డైరక్టర్ పదవులను ఆశించే కాంగ్రేస్ పార్టీ నాయకులలో తీవ్ర పోటీ కన్పిస్తోంది. ప్రధానంగా నేలకొండపలి ్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి బిసి (జనరల్)కు రిజర్వుడుగా ప్రభుత్వం కేటాయించే అవకాశం ఉండటంతో ఇక్కడి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నామినేట్ పదవి కోసం కాంగ్రేస్ పార్టీకి చెందిన పలువురు బిసి నాయకులు జోరుగా ప్రయత్నాలు సాగిస్తోన్నారు. ఈ వ్యవసాయ మార్కెట్ కమిటి నామినేటెడ్ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు కొందరు బిసి

నాయకులు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో పైరవీలు సాగిస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలో కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ మండలాలు ఉన్నాయి. మొన్నటి వరకు మహిళా రిజర్వుడుగా ఉన్న ఇక్కడి



వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని బిసి (జనరల్) స్దానంగా రిజర్వు కావడంతో కాంగ్రేస్ పార్టీకి చెందిన స్దానిక పాలేరు శాసనసభ్యుడు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్గాలకు చెందిన కాంగ్రేస్ నేతలు తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఆయా వర్గాలకు చెందిన బిసి నాయకులు నామినేటెడ్ పదవుల పై బాగా ఆసక్తిని పెంచుకున్నారు. ఇక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటి నామినేటెడ్ చైర్మన్ పదవిని ఆశిస్తున్న కాంగ్రేస్ బిసి నాయకులలో నేలకొండపల్లి మండలంలోని కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన వెన్నపూసల సీతారాములు, అప్పలనర్సింహపురం గ్రామంకు చెందిన మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఎనికె జానకిరామయ్య, నేలకొండపల్లి గ్రామంకు చెందిన మైసా శంకర్, స్దానిక గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, స్దానిక గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, బోదులబండ గ్రామంకు చెందిన మాజీ సర్పంచ్ కట్టెకోల నాగేశ్వరరావు, అదే గ్రామంకు చెందిన ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, కూసుమంచి మండలం లోని పెరికసింగారం గ్రామంకు చెందిన సిడిసి మాజీ చైర్మన్ జూకూరి గోపాలరావు, కూసుమంచికి చెందిన అర్వపల్లి జనార్దన్, ముదిగొండ మండలం లోని వల్లభి గ్రామంకు చెందిన వట్టికూటి సైదులు తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఎవ్వరికి వారే తమకే వ్యవసాయ మార్కెట్ కమిటి నామినేటెడ్ చైర్మన్ పదవి దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వీరిలో ఇక్కడి వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా గతంలో పదవులు నిర్వహించిన వారు కూడా మరల వ్యవసాయ మార్కెట్ నామినేటెడ్ చైర్మన్ పదవి కోసం ప్రయత్నిస్తుండటం గమనార్హం. ఈ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పదవి కోసం ఆశించే ఆశావాదుల సంఖ్య రోజు,రోజుకు క్రమంగా బాగా పెరిగి పోతోంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులుదక్కించుకునే కాంగ్రేస్ 'బిసి నేత' ఎవ్వరనేది రాజకీయ పార్టీల నేతలలో తీవ్ర చర్చనీయంగా మారింది. మొత్తం మీద ఈ వ్యవసాయ మార్కెట్ నామినేటెడ్ చైర్మన్ పదవి ఎవ్వరికి దక్కుతుందో వేచి చూడాల్సిందే...




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## పెరిగిన పుస్తకాల ధరలు - ఖాళీ అవుతున్న పేరెంట్స్ పర్సులు




*కామేపల్లి, జూన్ 11 ప్రభాతవార్త :* వేసవి సెలవులు ముగించుకొని పాఠశాలలు బుధవారం పునఃప్రారంభం కానుండంతో పేద,మధ్య తరగతి కుటుంబాల్లో అలజడి మొదలైంది.ఒకవైపు తమ పిల్లలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రుల్లో ఆశ మరోవైపు సహకరించని ఆర్థిక పరిస్థితి.ఆ రెండిటి మధ్య వారు ఊగిసలాడుతున్నారు.ప్రతిఏటా పెరుగుతున్న పుస్తకాల ధరలు, ఫీజుల మోత ఆ కుటుంబాలకు సింహస్వప్నంలా కనిపిస్తుంది.గత ఏడాదితో పోల్చి చూస్తే ఈ ఏడాది ఫీజులు, పుస్తకాల ధరలు 45శాతం అదనంగా పెరిగాయి.విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో తల్లిదండ్రులు వారి పిల్లలను బడికి పంపడానికి సిద్ధం అవుతున్నారు.సెలవులు ముగిశాక మళ్లీ హోంవర్క్,స్లిప్‌టెస్ట్‌లు ఎదుర్కొవాలనే అలజడితో పిల్లలు వుంటే వారిని పాఠశాలలకు పంపడానికి స్కూల్ బ్యాగు నుండి పుస్తకాలు, ట్యూషన్ ఫీజులు గుర్తుచేసుకుంటు తల్లిదండ్రుల గుండెలు బరువేక్కుతున్నాయి.మొత్తం మీద బరువేక్కిన బడిబ్యాగు, ధరల దరువు, చదువుల బరువుతో పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.పెరిగిన ఫీజులు, పుస్తకాల ధరలతో పెరెంట్స్ పర్సులు ఖాళీ అవుతున్నాయి.

# సమస్యల కోరల్లో బడులు- ప్రమాదభరితంగా భవనాలు

- బిక్కు,బిక్కు,మంటూ పాఠాలు నేర్చుకుంటున్న విద్యార్థులు- పనిచేయని టీవిలతో వినోదం,విజ్ఞానంకు దూరం
- కంప్యూటర్ విద్యకు నోచుకోని విద్యార్దులు- దయనీయ స్దితిలో కిచెన్‌షెడ్లు, మరుగుదొడ్లు
- ప్రహరీలు లేక అవస్తలు పడుతున్న వైనం - సమస్యలతో స్వాగతం పలుకుతున్న పాఠశాలలు

*కామేపల్లి, జూన్ 11 ప్రభాతవార్త:* సర్కారు బడులు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న వైనం జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న కామేపల్లి మండలంలో నెలకొంది.

అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో 63 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి.వాటిలో 36 ప్రాథమిక, 7ప్రాథమికోన్నత,8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.జిపిఎస్ 3,కెజిబివీ 1,ఆశ్రమ పాఠశాల 1,ఊటవాగు పాఠశాల 1 ఉన్నాయి.వాటిలో 1 నుండి 10 తరగతులకు చెందిన 3,500 మంది విద్యార్దులు విద్యను అభ్యసిస్తున్నారు.228 మంది గురువులు వారికి విద్యాబోధన చేస్తునా న్నరు.కంప్యూటర్ యుగంలో కూడా కంప్యూటర్ విద్య కేవలం ఉన్నత పాఠశాలల్లోనే

అదీ అరకొరగా కొనసాగుతోంది.మిగిలిన పాఠశాలల్లో విద్యార్దులకు కంప్యూటర్ విద్య అందని ద్రాక్షగా మారింది.దీంతో విద్యార్దులు నానా అవస్తలు పడుతున్నారు.జోగ్గూడెం,శ్రీరాంనగర్,జింకలబంజర తదితర పాఠశాలల భవనాలు శిథిలావస్తకు చేరి ప్రమాదభరితంగా ఉండటంతో విద్యార్దులు బిక్కుబిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని పాఠాలను నేర్చుకుంటున్నారు.వర్షాకాలంలో ఆ భవనాలు కురియటమే గాక శ్లాబు పెచ్చులు ఊడి పడుతున్నాయి.పలు సందర్భాల్లో విద్యార్దులు శ్లాబు పెచ్చులు పడి గాయపడిన సందర్భాలు కూడా లేకపోలేదు.8 పాఠశాలల్లో కిచెన్ షెడ్‌లు లేవు.మండలంలో 13 పాఠశాలలకు ప్రహరీ గోడలు లేకపోవటంతో పాఠశాలల ఆవరణాలలో పందులు, పశువులు యద్ధేచ్ఛగా సంచరిస్తూ వాతావరణాన్ని కలుషితం చేస్తుండటంతో విద్యార్దులు,





ఉపాధా ్యయులు అనారోగ్యానికి గురి అవుతున్న సంఘటనలు కూడా లేకపోలేదు.30 పాఠశాలలకు టివిలు కూడా లేకపోవటంతో విద్యార్దులకు వినోదం, విజ్ఞానం అందటం లేదు.మిగిలిన 25 పాఠశాలల్లో కూడా టివిలు సక్రమంగా పనిచేయడం లేదు.ప్రభుత్వం విద్యుత్ బిల్లులను చెల్లించకపోవటం,వాటి ఆలనా,పాలనపై దృష్టి పెట్టకపోవటంతో అవి ఉండి ఉపయోగం లేకుండా అలంకార ప్రాయంగా దర్శ మిస్తున్నాయి.దీంతో విద్యార్దులు,ఉపాధ్యాయులు అవస్తలు పడుతున్నారు.దివ్యాంగుల నిమిత్తం 25 పాఠశాలల్లో ప్రభుత్వం ర్యాంపులను కూడా ఏర్పాటు చేయలేదు.మూత్రశాలలు సైతం అధ్వాన్నంగా ఉన్నాయి.కిచెన్ షెడ్లు తలుపులకు నోచుకోలేదు.ఏళ్ల తరబడి సర్కారు బడుల్లో ఇదే తంతు కొనసాగుతుంది.విద్యార్దులకు సరిపడా తరగతి గదులు కూడా లేవు.మండల పరిధిలోని పాఠశాలల్లో 11 అదనపు తరగతి గదులు అవసరం ఉన్నాయి.అదే విధంగా 41 పాఠశాలల్లో బాలబాలికల నిమిత్తం అదనంగా మరుగుదొడ్లను నిర్మించాల్సిన అవసరం ఉంది.మండల పాఠశాలలకు కేంద్ర బిందువుగా వనరుల కేంద్రంగా పనిచేసే ఎంఆర్‌సి కూడా గత 25 ఏళ్లుగా ప్రహారికి నోచుకోవటం లేదు.మొత్తం మీద సమస్యల వలయంలో సరా ్కరు బడులు రాజ్యమేలుతున్నాయి. సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవటంతో అరకొర వసతులతో విద్యార్దులు,ఉపాధా ్యయులు అవస్తలు పడుతున్నారు.వసతుల లేకపోవటంతో విద్యార్దులు అవస్తలు పడుతున్నా ఇటు విద్యాశాఖా ఉన్నతాధికారులు, అటు ప్రభుత్వం ఎంతమాత్రం పట్టించుకోవటం లేదు.మొత్తం మీద ప్రభుత్వ పాఠశాలలు అనేక సమస్యలతో నిండి ఉండడం వలన విద్యార్దులు అవస్తలు పడుతున్నారు.ఆయా సమస్యలను సత్వరమే



పరిష్కరించి విద్యార్దులు, ఉపాధా ్యయుల అవస్ధలను తొలగించాలని విద్యార్దులు, వారి తల్లిదండ్రులు, మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో కోరుతున్నారు.ఉపాధ్యాయులు కూడా సమర్ధవంతంగా విధులు నిర్వహించేలా కచ్చితమైన సమయపాలన పాటించేలా అందరికీ నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేయాలని, ప్రభుత్వ ఆశయం, విద్యార్దులు వారి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చి సమాజంలో గౌరవప్రదంగా ఉన్న ఉపాధా ్యయ వృత్తికి వన్నె తెచ్చి



స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరుతున్నారు.లేని యెడల ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.సర్కారు బడులు వేసవి సెలవులు ముగించుకొని బుధవారం పున:ప్రారంభం కావడంతో ఇటు విద్యార్దులు, అటు ఉపాధ్యాయులకు విద్యాలయాలు సమస్యలతో స్వాగతం పలికాయి.కొన్ని పాఠశాలల్లో స్వీపర్లు కూడా లేరు.మరికొన్ని పాఠశాలల్లో బడి గంట కూడా లేనటువంటి పరిస్తితి నెలకొంది.వాటి పరిష్కారంపై దృష్టి సారిస్తే ప్రవేటు పాఠశాలల్లో సాగుతున్న కార్పోరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ బడుల్లోనే విద్యార్దులకు నాణ్యమైన విద్య అందించే





అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

# అధినేత మాటే శిరోధార్యం



- బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు ఓ ప్రత్యేకం
- అంకితభావంతో పార్టీ అభివృద్ధికి విశేష కృషి
- ఎన్నికలు ఏవైనా ఆయనంటే ఓ నమ్మకం
- అనతికాలంలోనే అందరి మనసు గెలుచుకున్న గాయత్రి రవి





**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

కష్టాలకు కదిలిపోయి...సమస్యలకు తలొగ్గి చలించిపోయే మనస్తత్వం కాదు ఆయనది...అంకితభావంతో పార్టీ అధినేత మాటే శిరోధార్యంలా...ఇచ్చిన మాటకోసం కట్టుబడి పనిచేసి శత్రువుల మనసును సైతం గెలుచుకునే రాజకీయ నేర్పరి ఆయన...ఆయనే బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేత అనేక సందర్భాలలో శభాష్ రవి అనిపించుకుంటూ అధినేతకే ఆత్మీయుడిగా మారిపోయారు. ఆయనే రాజ్యసభ సభ్యులు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అలియాస్ గాయత్రి రవి. నమ్మిన సిద్ధాంతం కోసం, నమ్ముకున్న వారికోసం ఎంతకైనా తెగువచూపే నాయకునిగా, విశ్వాసపాత్రునిగా పేరుగాంచిన వద్దిరాజు రవిచంద్ర ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ముఖ్యంగా బీఆర్ఎస్‌లో ఓ ప్రత్యేకమనే చెప్పాలి.

### రాష్ట్ర రాజకీయాల్లో ఆయనో ప్రత్యేకం...



ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఒక పక్క బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోగా, మరో వైపు నమ్మిన అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఎందరో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు బీఆర్ఎస్ ఒకొక్కరుగా వీడిపోతున్నా...చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ పార్టీ అధినేత కేసీఆర్ మాటే వేదంలా భావిస్తూ శభాష్ అనిపించుకుంటూ తనదైన శైలిలో ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ ఇల్లా రాజకీయాల్లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అజాతశత్రుగా క్రియాశీల రాజకీయాలను నెరుపుతున్నారు. ఆయనలోని రాజకీయ చతురత, కలుపుగోలు తనం, నిబద్ధత, నిజాయితీని గుర్తించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవల అసెంబ్లీ, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాల్లో ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు క్రియాశీలక బాధ్యతలు అప్పగించారు. కలసిరాని కాలంలోనూ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సాధ్యమైనంత మేరకు పార్టీ శ్రేణులను ఐక్యం చేసేందుకు విశేష కృషిచేసి ప్రశంసలు అందుకున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న వేళ తన వంతుగా కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం చెక్కుచెదరకుండా వారికి అండగా నిలిచారు.

### - పార్టీ పదవులను అనుభవించిన వారు మొహం చాటేసినా -

బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో అధికారం అడ్డుపెట్టుకుని ఎంతో ఎదిగిన వారు ఇటీవల పార్టీ కష్టాల్లో ఉన్న వేళ మొహం చాటేసిన పరిస్థితులు మనం చూస్తూనే ఉన్నాం. పారీన్ట అంటే అంటీ ముట్టనట్టు ఉండటం, చీదరింపులు, విలువ పెంచిన పారీన్ట వెన్నువిరిసే కుట్రలకు పాల్పడిన వారూ ఉన్నారు. వారందరికీ భిన్నంగా వద్దిరాజు రవిచంద్ర స్వతహాగా మాటకు కట్టుబడి ఉండాలన్న తన నైజంతో బీఆర్ఎస్ పార్టీకోసం అహర్నిశలు కృషిచేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో మహబూబాబాద్, ఖమ్మం ఎంపీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులు మాలోత్ కవిత, నామ నాగేశ్వరరావు గెలుపుకోసం రెండు ఎంపీ స్థానాల పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో కాలుకి బలపం కట్టుకుని తిరిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెంది నిరాశలో ఉన్న మాజీ ఎమ్మెల్యేల్లో ధైర్యం నింపారు. అందుకే ఎంపీ నామ నాగేశ్వరరావు, మాలోత్ కవిత స్వయంగా వారే మాట్లాడుతూ...రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాకు కొండంత అండ అని మీడియా సమక్షంలో ప్రకటించడం ఆయనలోని దార్శనికతకు నిలువుటద్దం.

### - కష్టకాలంలోనూ గణనీయమైన ఓట్లు రాబట్టిన వైనం -

ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీచేసేందుకు అభ్యర్థులు కొంత ఇబ్బందిపడిన వేళ సిట్టింగ్ ఎంపీలుగా ఉన్న మాలోత్ కవిత (మహబూబాబాద్, నామ నాగేశ్వరరావు, ఖమ్మం) కేసీఆర్ సూచనలతో బరిలో నిలిచారు. వారి గెలుపుకోసం రాజ్యసభ సభ్యులుగా ఉన్న వద్దిరాజు తన శాయశక్తులా కృషిచేశారు. ఫలితంగా పార్టీ కష్టకాలంలోనూ ఖమ్మం ఎంపీ స్థానంలో నామ నాగేశ్వరరావుకు 2,99,082 ఓట్లు రాగా, మహబూబాబాద్ స్థానంలో మాలోత్ కవితకు 2,63,609 ఓట్లు వచ్చాయి. ఇందులో వద్దిరాజు రవిచంద్ర పాత్ర చాలా కీలకమైందని బీఆర్ఎస్ శ్రేణులు అంటుండటం గమనార్హం. వ్యాపార రంగమైనా, రాజకీయమైనా తాను సేవకుడిలా భావించి కష్టించి పనిచేసి, ఏకంగా కేసీఆర్ చేత ప్రశంసలు అందుకుంటూ మరో పక్క పార్టీ అభివృద్ధికి తన వంతుగా బాధ్యత వహిస్తున్న వద్దిరాజు రవిచంద్ర పనితీరుకు బీఆర్ఎస్ అధినేత వరుసగా రెండోసారి రాజ్యసభ సభ్యునిగా పదవీకాలాన్ని పొడిగించడం ఆయన క్రమశిక్షణకు నిలువుటద్దం అని బీఆర్ఎస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



- మంత్రి పొంగులేటి

- జిల్లాస్థాయి సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యేలు

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్11 - ప్రభాతవార్త:**

ప్రజాసమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాలశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఐడీఓసీ సమావేశమందిరంలో రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖల జిల్లాస్థాయి సమావేశం, పత్రికా సమావేశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి మాట్లాడుతు ప్రజాసమస్యలను త్వరితగతన పరిష్కరించడానికి జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలతో సమన్వయం కావాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, తాగునీరు, విద్యా-వైద్యం, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. అర్హులకు ఆసరా ఫించన్లను అందించాలని, పంచాయతీల్లో మౌళిక సదుపాయాల కల్పన, రోడ్లు, డ్రైనేజీలు, అంగన్‌వాడి పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగులు ప్రజాసమస్యల పరిష్కరానికి చొరవ చూపాలన్నారు. రూ.39వేల కోట్లను ఖర్చు చేసిన మిషన్ భగీరథలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, తమ ప్రభుత్వం వచ్చాక మిషన్ భగగీరథ ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇళ్లకు తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టిందన్నారు. గిరిజన గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి అటవీశాఖ అభ్యంతరాలుంటే కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి రహదారులను పూర్తి చేయాలన్నారు. కొత్తగూడెం డివిజన్లో ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసి లబ్దిదారులకు అందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. బడుల పున:ప్రారంభానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. అదేరోజున విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫాంలు అందజేయాలన్నారు. ఆయా పాఠశాలల్లో మొదటి విడతగా తెలుగు మాధ్యమంలో విద్యాబోదనను చేపట్టామని, రానున్న రోజుల్లో ఆంగ్లమాధ్యమంలో విద్యాబోదనను ప్రారంభిస్తామన్నారు. రూ.650కోట్ల వ్యయంతో పాఠశాలల అన్నిరకాల సదుపాయలను కల్పిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 80శాతం పనులు పూర్తి చేశామన్నారు. వారంలో పనులను పూర్తి చేసేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ధరణి దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను గిరిజన రైతులకు ఇబ్బంది కలుగకుండా పూర్తి చేయాలన్నారు. ధరణి ఆన్‌లైన్ విధానంలో అవకతవకలకు పాల్పడితే ఆయా అధికారులపై కఠిన చర్యలుంటాయన్నారు. రాష్ట్రంలో రెండులక్షల 45వేల ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఎలక్షన్ కోడ్ అమలులోకే రాకముందే లక్ష దరఖాస్తులను పూర్తిచేశామన్నారు. నూతనంగా వచ్చిన దరఖాస్తులను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా రెండులక్షల 55వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. యుద్ధ ప్రాతిపదికను చర్యలు చేపట్టి వారంలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా చాతకొండ, రేగళ్ల, పాల్వంచలో వేలఎకరాల భూములకు ఆన్‌లైన్ ప్రక్రియలో సమస్యలు వస్తున్నట్లు దృష్టికి వచ్చిందని, ఆయా ప్రాంతాల నియోజకవర్గ ఎమ్మెల్యేలు, కలెక్టర్ సమన్వయంతో వారంలో సమస్యలను పరిష్కరించాలన్నారు. వానకాలంలో సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని గిరిజన గ్రామాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక అంబులెన్సులు, ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలని, అసంపూర్తిగా పీహెచ్‌సీల నిర్మాణాలను త్వరితగతన పూర్తి చేయాలన్నారు. వైద్యసిబ్బంది స్థానికంగా ఉండేలా వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీ నియోజకవర్గాల్లో శాసనసభ్యులు, కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్డీవోలు అస్పత్రులను పరిశీలన చేయాలన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో త్రీఫేజ్ విద్యుత్‌కు సంబందించిన సర్వేను చేపట్టి ప్రతిపాదనలను సమర్పించాలన్నారు. జిల్లాలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను ఆగస్టు, సెప్టెంబర్ మాసం వరకు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఆగస్టు 15నాటికి రైతులందరికి రుణమాఫీకి ఇచ్చిన హామీని ఇచ్చామన్నారు. ప్రభుత్వ, ప్రజల భూములను ఆక్రమిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని కలెక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ అధ్యక్షుడు కంచర్ల చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మాలోతు రాందాసు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, కలెక్టర్ ప్రియాంక ఆల, ఐటీడీఏ పీవో ప్రతిక్‌జైన్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్‌వో రవీంద్రనాథ్, ఆర్డీవో మధు, దామోదర్, డీఎఫ్‌వో కృష్ణగౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.